RNI.No.TELTEL/2000/00272
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :154 ‖ హైదరాబాద్ ‖ ఆదివారం,జూలై 13, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12




# ఇందిరమ్మ క్యాంటీన్లు

- అన్న క్యాంటిన్ తరహాలోనే ప్లాన్
- హైదరాబాద్ నగరం అంతటా ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచి.. వాటి ద్వారా పేద వారికి అతి తక్కువ ధరకే అనగా కేవలం 5 రూపాయలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రణాళికలు
- త్వరలోనే నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది
- ప్రస్తుతం నగరవ్యాప్తంగా మధ్యాహ్నం వేళ రూ.5కే భోజనం పెడుతూ.. పేద వారి కడుపు నింపుతున్న అన్నపూర్ణ క్యాంటీన్లనే.. ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చనున్నారు

**హైదరాబాద్**

తెలంగాణలోని రేవంత్ సర్కార్.. ఇందిరమ్మ క్యాంటీన్లను తెచ్చేందుకు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరం అంతటా ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచి.. వాటి ద్వారా పేద వారికి అతి తక్కువ ధరకే అనగా కేవలం 5 రూపాయలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రణాళికలు రెడీ చేస్తోంది. త్వరలోనే నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా మధ్యాహ్నం వేళ రూ.5కే భోజనం పెడుతూ.. పేద వారి కడుపు నింపుతున్న అన్నపూర్ణ క్యాంటీన్లనే.. ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చనున్నారు. ఇకపై వీటిల్లో మధ్యాహ్న భోజనంతో పాటుగా ఉదయం పూట టిఫిన్ కూడా అత్యంత తక్కువ ధరకే అందించేందుకు రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా అందించబోయే టిఫిన్లకు సంబంధించి.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) మెనూ సిద్ధం చేసింది. వీటిల్లో ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్‌తో పాటుగా మిల్లెట్ టిఫిన్లు కూడా అందించనున్నారు. జీహెచ్ఎంసీ నిర్ణయం మేరకు.. ప్రజల నుంచి ఒక్కో టిఫిన్‌కు కేవలం రూ.5 మాత్రమే వసూలు చేయనుంది. జీహెచ్ఎంసీలో వడ్డించే టిఫిన్‌కు సాధారణంగా రూ.19 ఖర్చువుతుండగా.. జనాల నుంచి రూ.5.. మిగతా రూ.14 ఖర్చును ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమవుతుంది. - మిగతా3లో



## మన దేశ శక్తులు అవే

- 'మీరు నూతన ప్రయాణం సాగిస్తున్న తరుణంలో మిమ్మల్ని అభినందిస్తున్నాను
- భారతదేశానికి రెండు శక్తులు ఉన్నాయని ప్రపంచం భావిస్తోంది
- అవి ఇక్కడి జనాభా, ప్రజాస్వామ్యం
- నేను ఇటీవలే ఐదు దేశాల పర్యటన నుండి తిరిగి వచ్చాను : ప్రధాని మోదీ

# కవిత ఏ పార్టీ అన్నది అర్థం కావడం లేదు

- తాను టీపీసీసీ అధ్యక్షుడిగా ఉండటం జీవితంలో తాను చేసుకున్న అదృష్టం
- బీసీ రిజర్వేషన్ల పట్ల తమకు కితాబు ఇవ్వకపోయినా పరవాలేదు
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకే కట్టుబడి ఉంది
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ చరిత్రాత్మక నిర్ణయమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మరోసారి స్పష్టం చేశారు. దేశ చరిత్రలో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. సామాజిక విప్లవానికి నాంది పలికిన ఈ సందర్భంలో తాను టీపీసీసీ అధ్యక్షుడిగా ఉండటం జీవితంలో తాను చేసుకున్న అదృష్టమని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పట్ల తమకు కితాబు ఇవ్వకపోయినా పరవాలేదు కానీ కనీసం హర్షించే స్థితిలో లేకపోవడం దౌర్భగ్యమని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చిన అన్ని బిల్లులకు బీఆర్ఎస్ వారి హయాంలో మద్దతు ప్రకటించిందన్నారు. బీసీల పట్ల బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని విమర్శించారు మహేష్ కుమార్ గౌడ్. ఆనాడు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకే కట్టుబడి ఉందని - మిగతా3లో

## 'కాంగ్రెస్ కుట్ర.. బిల్లు పెండింగ్‌లో ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?

- బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్
- 'బీసీలను తమ ప్రయోజనాల కోసం రాజకీయ అస్త్రాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వాడుకుంటున్నాయి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి వద్దకు బిల్లు పంపి చేతులు దులుపుకుంది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం మంత్రివర్గ తీర్మానం చేయడం బీసీలను వంచించడమే.





## కుర్చీ అంత ఈజీగా దొరకదు

- చిక్కితే వదలొద్దు: డీకే శివకుమార్
- కుర్చీని సంపాదించడం అంత ఈజీ కాదు
- ఒకవేళ దొరికితే మాత్రం ఆ అవకాశాన్ని వదులుకోవద్దు
- మీకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## తెలంగాణలో రెండురోజులు వానలు

25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ




## అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు

- తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలి
- విమాన ప్రమాదంపై ఇది ప్రాథమిక నివేదిక మాత్రమే
- మంత్రిత్వ శాఖలో దీనిపై మేం విశ్లేషిస్తున్నాం

## కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు

- "వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి
- మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు
- మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది
- మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయి?



# సంపాదకీయం

## బీదలు ఓ వైపు బిలియనీర్లు మరోవైపు

దేశ సంపద వికేంద్రీకరణ జరగకుండా కేంద్రీకృతం కావటంతో పేదలు, ధనికుల వ్యత్యాసం తీవ్రంగా పెరుగుతూ ఉంది. కొద్ది మంది కోటీశ్వరుల వద్ద సంపద, కొద్ది మంది భూకామందుల వద్ద సాగు భూములు ఉండటంతో, సంపదలు సృష్టించే అత్యధిక మంది గ్రామీణ పేదలు, కార్మికులు , శ్రామికులు సంపదకు దూరంగా ఉన్నారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న బడా పెట్టుబడిదారులు, బడా భూస్వాముల అనుకూల విధానాలే అందుకు కారణంగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా పేదల సంఖ్య విషయంపై వేర్వేరుగా అనేక నివేదికలు, అంచనాలు ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం 80 కోట్ల, 80 లక్షల మంది తీవ్ర పేదరికంలో ఉన్నారు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 101 కోట్ల మంది తీవ్ర పేదరికంలో ఉన్నారు. ఈ 101 కోట్ల పేదల్లో సగం మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు కాగా, 13.5 శాతం మంది పిల్లలు 18 ఏళ్ల పైబడిన వారు ఉన్నారు. సగం మంది పేదలు పోషకాహార లోపంతో జీవిస్తున్నారు. 83.7% మంది పేదలు గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారని ఐక్య రాజ్య సమితి నివేదిక పేర్కొంది. మొత్తం గ్రామీణ జనాభాలో 28% మంది తీవ్ర పేదరికంలో ఉన్నారు. అనేక దేశాల్లో పేదలు ఎక్కువగానే ఉన్నారు. ఇండోనేషియాలో 4 కోట్ల, 70 లక్షల పేదరికంలో ఉన్నారు. ఆ దేశ జనాభాలో ఇది 18% కాగా, అత్యధిక పేదలు ఉన్న దేశాల్లో 5వ స్థానంలో ఉంది. పాకిస్థాన్‌లో 5 కోట్ల, 90 మంది ప్రజలు పేదరికంలో ఉండి, ఆ దేశ జనాభాలో 29% గా ఉన్నారు. అధిక పేదలు ఉన్న దేశాల్లో 4వ స్థానంలో ఉంది. ఆఫ్రికా దేశం నైజీరియాలో 8 కోట్ల, 60 లక్షల మందితో, పేదరికపరంగా 3వ స్థానంలో ఉంది. పేదలు, పేదరికంలో ఉన్న దేశాలు సబ్ సహారా ఆఫ్రికా, దక్షిణాసియాలో ఉన్నాయి. చైనాలో పేదరికం రేటు తక్కువగా ఉంది. 2020లో 5 కోట్ల, 60 లక్షల మంది ఆ దేశ పేదరిక రేటుకు దిగువన ఉన్నారు. దేశ జనాభాలో 1.7 శాతంగా ఉంది. 2025 లో ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం పేదరికం 0.7%గా ఉంది. ప్రస్తుతం పేదల సంఖ్య ఎంత అనేది అందుబాటులో లేదు. చైనాలో కూడా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వ్యత్యాసాలు ఉన్నాయి. అమెరికాలో కూడా 2022 సంవత్సరంలో 12.4% పేదల లెక్క బయటపడింది. ఇంకా ఇతర పెట్టుబడిదారీ దేశాల్లోనూ పేదలు గణనీయంగానే ఉన్నారు. భారతదేశంలో 201112 సంవత్సరంలో పేదరికం 27.1% (34.4 కోట్లు)గా ఉంటే, 2022- 23 నాటికి 5.3% (7.5 కోట్లకు) తగ్గిందని మోడీ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. పేదరికం శాతం తగ్గినా, దేశ ప్రజల్లో 22% మంది పేదరికంలో జీవిస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ తాజా నివేదిక ప్రకారం దేశంలో 35 కోట్ల మంది కనీస అవసరాలు తీర్చుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. మోడీ ప్రభుత్వం చెప్పినట్లుగా పేదరికం తగ్గితే 80 కోట్ల మందికి రేషన్ బియ్యం సప్లయ్ చేయటం ఎందుకు? భారతదేశంలో పేదరిక అంచనాపై అనేక మంది భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. దేశంలో దారిద్ర్యరేఖను అంచనా వేయటం, పేదరిక గణనకు అనేక కమిటీలు చేసిన నిర్ధారణలు కూడా హాస్యాస్పదంగాను, పేదరికాన్ని అపహాస్యం చేసేవిగా ఉన్నాయి. అమెరికాలో నలుగురు కుటుంబానికి రోజుకి 63 డాలర్ల కన్నా తక్కువ ఆదాయం ఉంటే పేదలుగా పరిగణిస్తారు. భారతదేశంలో అర డాలర్ కన్నా ఎక్కువ సంపాదించే వారిని పేదలుగా గుర్తించటంలేదు. ప్రపంచ బ్యాంక్ మాత్రం భారత్‌లో 2.3 డాలర్ల కన్నా తక్కువ ఆదాయం ఉన్న వారిని పేదలుగా గుర్తించింది. భారతదేశంలో క్షేత్రస్థాయిలో పేదరికాన్ని అధ్యయనం చేస్తే కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంక్, ఐక్య రాజ్య సమితి చెప్పిన లెక్కలన్నీ తలకిందులు అవుతాయి.ప్రపంచ దేశాల్లో పేదరికం పెరుగుతూ ఉంటే, మరో వైపు బిలియనీర్లు పెరుగుతూ వస్తున్నారు. 2025 నాటికి ప్రపంచ బిలియనీర్ల సంఖ్య 3,030 చేరుకుంది. వారి మొత్తం సంపద 12 లక్షల కోట్ల అమెరికా డాలర్లుగా అంచనాగా ఉంది. ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితాలో ఎలెన్ మస్క్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతని నికర ఆస్తి 377 బిలియన్ (30 లక్షల, 60 వేల కోట్ల రూపాయలు) డాలర్లు. అతని తర్వాత మార్క్ జుకర్ బర్గ్ ఆస్తి 235 బిలియన్ డాలర్లు, జెఫ్ బెజోస్ 227 బిలియన్ డాలర్లతో మూడవ స్థానంలో ఉన్నాడు. వీరు గాక లారీ ఎల్లిసన్ 194 బిలియన్ డాలర్లు, బిల్ గేట్స్ 176 బిలియన్ డాలర్లు, స్టీవ్ బాల్మర్ 160 బిలియన్ డాలర్లతో ఉన్నారు. భారతదేశంలో 2024లో 191 మంది బిలియనీర్లు ఉంటే, 2025లో వీరి సంఖ్య 284కు చేరింది. బిలియనీర్లలో ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. 2015 నుండి భారతదేశంలో బిలియనీర్ల అదనంగా 123 మంది పెరిగారు.ముఖేష్ అంబానీ 8 లక్షల, 60 వేల (8.6 ట్రిలియన్ రూపాయలు. ఒక ట్రిలియన్ లక్ష కోట్లు) కోట్ల రూపాయలతో ప్రథమ స్థానంలో ఉంటే, ఆ తర్వాత గౌతమ్ అదానీ 8 లక్షల, 40 (8.4 ట్రిలియన్ల రూపాయలు) వేల కోట్ల రూపాయలతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత రోష్నినాడర్ ( హెచ్‌సిఎల్ టెక్నాలజీ) 3.5 లక్షల కోట్లు, దిలీప్ షాంఘ్వీ (సన్ ఫార్మా) 2.5 లక్షల కోట్లు, అజీమ్ ప్రేమ్ జీ ( విప్రో) 2.2 లక్షల కోట్లు, కుమార్ మంగళం బిర్లా (ఆదిత్య బిర్లా గ్రూప్) రెండు లక్షల కోట్లు, సైరస్ పూని వల్లా (సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా) 2 లక్షల కోట్ల రూపాయలు, సిరాజ్ (బజాజ్ ఆటో) 1.6 లక్షల కోట్లు, రాధా కిషన్ దమానీ (అవెన్యూ సూపర్ మార్ట్) 4.4 లక్షల కోట్ల రూపాయల సంపద కలిగి ఉన్నారు.భారత బిలియనీర్ల సగటు వార్షిక సంపద 34,514 కోట్లు. దేశంలో వెయ్యి కోట్ల సంపద కలిగి ఉన్న వారి సంఖ్య 1,539 మంది ఉంటే, అందులో 5 వేల కోట్ల సంపద కలిగిన వారు 534 మంది ఉన్నారు. నల్లధనాన్ని పరిగణనలోకి తీసుకుంటే వీరి సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఒక నివేదిక ప్రకారం భారతదేశంలోని 1% సంపన్నులు దేశసంపదలో 58% కలిగి ఉంటే, దేశంలోని 67 కోట్ల పేదల వద్ద ఒక శాతం సంపద మాత్రమే ఉంది. 13.8% ఉన్న ధనిక రైతుల వద్ద సాగుభూమి 46% ఉంటే, 84%గా ఉన్న చిన్న, సన్నకారు రైతుల వద్ద 47.3% భూమి ఉంది. దేశంలో కేవలం 4.9% భూకామందుల వద్ద 32% భూమి ఉంది. దేశంలోని ఒక పెద్ద భూ కామందు ఒక్క సన్నకారు రైతు కన్నా 45 రెట్లు భూమి కలిగి ఉన్నాడు. ప్రపంచంలో, భారతదేశంలో బడా పారిశ్రామిక వేత్తల, సంపన్నుల, భూ కామందుల వద్ద దేశాల సంపద, సాగు భూములు కేంద్రీకృతమై ఉంది. దాని ఫలితమే అనేక దేశాల్లో అత్యధిక ప్రజలు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామీణ ఉపాధి, ఉద్యోగ కల్పన , శ్రమకు తగ్గ వేతనం లభించినప్పుడే పేదరికం తొలగుతుంది. అందుకు సమగ్ర భూసంస్కరణలతో పేదలకు భూపంపిణీ జరగాలి.

పరిశ్రమల్లో కార్మికులకు భాగస్వామ్యం ఉండాలి. బడా కోటీశ్వరుల సంపద ప్రజల పరం కావాలి. ఇవి సాధించుకోవటానికి భారతదేశ గ్రామీణ పేదలు, కార్మికులు, నిరుద్యోగులు, యువజనులు దోపిడీ వర్గాల పాలకులు వ్యతిరేకంగా ఉద్యమించాలి. మిగతా ప్రపంచ దేశాల్లో కూడా ఆ విధంగానే ఉద్యమించాలి.


# సోషలిజం, సెక్యులరిజం పదాల అర్థమేంటో తెలుసా?

"సోషలిస్టు, సెక్యులర్ అనే పదాలు దేనికి ప్రతీక వాటివల్ల ఎవరికైనా అర్హతకు మించిన లబ్ధి జరుగుతుందా? రాజ్యాంగ పీఠికలో సోషలిస్టు, సెక్యులర్ అనే పదాలు ఉండాల్సిన అవసరం లేదు" ఇటీవల కాలంలో మనువాద అనుయాయుల నుంచి ఇలాంటి చర్చ ఎక్కువైంది. ఇంత రాద్ధాంతం జరుగుతుంటే దాన్ని బలపరుస్తున్న వారంతా సోషలిస్టు, సెక్యులర్ అనే పదాల అర్థాలు తెలిసిన వారేనా? సెక్యులర్ అంటే "ముస్లిం మతానికి ప్రాధాన్యత నివ్వడం" లేదా "ఇతర మతాలను హిందూ మతంతో సమానంగా భావించడం", సోషలిజం అంటే "ఉన్న వాళ్లది లాక్కెళ్లి పేదవాళ్లకు పంచిపెట్టడం" వంటి అవగాహనా రాహిత్యంలోని అక్కసు మాత్రమే. ఇలా తమ కాళ్లను తామే నరుక్కునే స్థితిలోకి పడిపోతుండటం చాలా బాధాకరం. సామ్యవాదం, సెక్యులరిజం అనే పదాలు బాధ్యతను నెరవేర్చడానికి తీసుకున్న ప్రమాణాలు మాత్రమే. పరిపాలనలో ఇలాంటి రాతపూర్వక ప్రతిజ్ఞ కూడా లేకుంటే పాలకవర్గాలు ఇష్టారీతినా చెలరేగిపోవా? ఒక్కమాటలో చెప్పాలంటే ఆధిపత్యం లేనివాదమే సామ్యవాదం. పక్షపాతం లేని ప్రయాణమే సెక్యులరిజం. సెక్యులరిజం అంటే? "పరిపాలనలో మతం జోక్యం చేసుకోరాదు, మత వ్యవహారాల్లో పాలకులు జోక్యం చేసుకోరాదు" అని కదా నిజమైన అర్థం. అధికారిక జీవితంలో వ్యక్తిగత ప్రాథమ్యాలు ఉండకూడదు, వ్యక్తిగత ఆచార వ్యవహారాలపై రాజ్యము లేదా పాలనా సంబంధిత నిబంధనలు ఉండరాదు. ప్రజాస్వామ్య దేశంలో ఇది సహజం అమలవుతుంది. దేశంలోని వివిధ మతాల ప్రజలు, ఆయా మతాలు విభిన్నమైన సంస్కృతులను పాటిస్తారు. ఇస్లాం క్రైస్తవ బౌద్ధ, హిందూ మతాల్లోని అనేక సంప్రదాయాలు ప్రాంతాలను బట్టి అందులోని రకరకాల జాతుల, కులాల, ఉపకులాలను బట్టి మారుతూ ఉంటాయి. ఒకే దేవుడికి శాఖాహారము, మాంసాహారము విడివిడిగా కలిసి నైవేద్యాలు సమర్పించబడతాయి. ఆచార వ్యవహారాలను నిర్బంధంగా అమలు జరిపించడం అసాధ్యం. పూర్తి క్రూరమైన మత రాజకీయాల్లో ప్రజల వ్యక్తిగత ఆచార వ్యవహారాలపై కూడా నిర్బంధాలు ఉంటాయి. అంటే ఏ దేవుడిని పూజించాలి, ఏ ఆచార సంప్రదాయాలు పాటించాలో పాలకులు శాసిస్తారు. అలాగే మత పెద్దలు కూడా పరిపాలన ఎలా ఉండాలో? ప్రజలను ఏ విధంగా నియంత్రించాలో? పాలకులకు నిర్దేశిస్తారు. యూరప్‌లో క్రైస్తవ మిషనరీలు పాలకులను ఆ విధంగా శాసించాయి. కనుకనే అలాంటి పాలనలన్నీ కూలిపోయాయని చరిత్ర చెప్పిన సత్యం. సోషలిజం అంటే? సంక్షేమ రాజ్యమని అర్థం. భారత రాజ్యాంగం ఆర్టికల్ 39 నుండి 51 వరకు సంక్షేమ రాజ్యంపై ఆదేశిక సూత్రాల ద్వారా స్పష్టంగా పేర్కొన్నది. ఆర్టికల్ 41 మరింత స్పష్టంగా ప్రజల సంక్షేమంపై ప్రభుత్వానికి ఉండాల్సిన బాధ్యత లేమిటో విశద పరిచింది. రాజ్యమంటే కుటుంబ యజమాని. కుటుంబ యజమాని ఎలాగైతే ఆహారం, ఆరోగ్యం, చదువు, ఉపాధి, వృద్ధాప్య భాధ్యతపై దృష్టిపెట్టి సహకరించి భవిష్యత్తుకు బాట చూపిస్తాడో రాజ్యం కూడా తన ప్రజలకు అదేవిధమైన సహకారాన్ని అందించాలని ప్రమాణం చేసిన క్రమమే సామ్యవాదం. ఈ పదం రాజ్యాంగంలో ఉంది గనుక ఉచిత పథకాల ద్వారా ప్రజలకు దోచిపెడుతున్నారు అనే దుర్భావనలో కొందరు న్నారు. సంక్షేమ రాజ్యమంటే ఉచిత పథకాల ద్వారా చేయి విదల్చడం కాదు. ప్రజల నుండి వివిధ రూపాల్లో వచ్చిన పన్నుల ద్వారా కావాల్సిన మౌలిక వసతులు, కర్మాగారాలు, రవాణా సౌకర్యాలు, భారీ ప్రాజెక్టులు నిర్మించడంతో పాటు రోజువారి గడవటానికి కూడా కావాల్సిన ఏర్పాట్లు చేయడం. 1970వ దశకంలోనే మతప్రాతిపదిక రాజకీయాలకు కుంపటి అంటుకుంది. జవహర్‌లాల్ నెహ్రూ వ్యవహరించిన తటస్థ (న్యూట్రల్) పద్ధతికి ఇందిరాగాంధీ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్న వాదనకు ప్రతిపక్ష పదును పెట్టింది. మరోవైపు కుల అంతరాలతో అంటరానితనం సమసిపోలేదని నాటి ప్రభుత్వం గమనించింది. కులమత అంతరాలు అధికారిక కార్యక్రమాల్లో ఉండరాదని ఇందిరాగాంధీ భావించారు. దేశ పరిపాలనలో వ్యక్తిగత సాంప్రదాయ ఆచార వ్యవహారాలకు తావుండకూడదని సెక్యులర్ అనే పదాన్ని రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు. ఇప్పుడు సెక్యులరిజం అనే పదాన్ని తీసేస్తే దేశం ఒక మత రాజ్యంగా అవతరిస్తుంది. మత రాజ్యంగా అవతరించిన తర్వాత ఏ కార్యక్రమాలు, ఎలాంటి పూజలు, పునస్కారాలు చేయాలో గద్దెనెక్కిన వారే నిర్ణయిస్తారు. అంటే పార్లమెంట్ ప్రారంభోత్సవానికి సెంగోల్ పట్టుకుని ఒకరెళితే మరొక జాతికి సంబంధించిన వ్యక్తి ప్రధాని అయినప్పుడు జంతుబలి లేదా మరే ఇతర పద్ధతిలోనో ప్రారంభోత్సవం చేస్తారు. ఈ వ్యవహారాలను గమనించి మఠాధిపతులు, పీఠాధిపతులు దేవస్థానాల బోర్డులు, కులసంఘాలు, మత సమూహాలు తమలో తాము విభేదించి తీవ్ర ప్రతిపాదనలు ముందుకు తీసుకురావడానికి అవకాశం లభిస్తుంది. సెక్యులరిజం వ్యక్తిగత ఆచారాలకు నిర్బంధాన్ని విధించకుండా అధికారిక ప్రయాణాల్లో పాటించాల్సిన నిష్పక్షపాత పద్ధతులను సూచించే దిక్సూచి లాంటిది. ఇటీవల చూస్తే ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు యాభై ఏండ్ల కింద భారతదేశంలో విధించిన అత్యవసర పరిస్థితిపై చర్చ జరుపుతూ భారత రాజ్యాంగ పీఠికలో సోషలిస్టు, సెక్యులర్ అనే పదాలపై విరుచుకు పడుతున్నారు.సామ్యవాదం, సెక్యులరిజం అనే పదాలు హిందూ మతానికి వ్యతిరేకమైనవిగా చిత్రీకరిస్తున్నారు. అంబేద్కర్ పొందుపర్చిన రాజ్యాంగ పీఠిక కావాలా? ఇందిరా గాంధీ మార్చి రాసిన రాజ్యాంగ పీఠిక కావాలా? అంటూ అర్నాబ్ గోస్వామిలాంటి వాళ్లు విషయాన్నీ విడమర్చకుండానే విద్వేషాన్ని విరజిమ్ముతున్నారు. ద్వేష పార్టీల సోషల్ మీడియా సైనికులు తమ వాట్సాప్ వాహనాలపై దీన్ని ఊరేగిస్తున్నారు. ఇది చాలా నష్టదాయకమైన పోకడ.ఆ నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ కాలంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగం పీఠికలో సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలను జోడించించారు.అయితే ఇదేదో ప్రజలమీద ప్రేమతో కాదు. అనాటి రాజకీయ ఆర్థిక పరిస్థితుల వల్ల అలా జోడించాల్సి వచ్చింది. 1970వ దశకం ప్రారంభం నుండి ఆర్థిక సంక్షోభం మొదలైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి 25 ఏండ్లు గడిచిపోయినా ప్రజల ఆర్థిక స్థితుల్లో మార్పులు లేకపోగా స్వాతంత్ర్య ఫలాలను భూస్వాములతో కలిసి పెట్టుబడిదారులు మాత్రమే ఆరగించడం పెరిగిపోయింది. నిరుద్యోగం విపరీతమైంది. గ్రామాల్లో దేశ్‌ముఖ్‌ల వంటి పెత్తందారీ వ్యవస్థ తగ్గిపోయినప్పటికీ దొరల పాలనలో అసమానతల పర్వం తారాస్థాయికి చేరింది. ఆ సందర్భంలో 'గరీబీ హఠావో' అనే నినాదాన్ని కూడా ఇందిరాగాంధీ తీసుకున్నారు. అయితే ఈ పరిస్థితులను అప్పటి ప్రతిపక్ష రాజకీయ సమూహాలు సరిగ్గా ఎత్తి చూపటం ప్రారంభించాయి. అభ్యుదయ రీతిలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అంశాన్ని అప్పటి తరానికి గుర్తుండటం వల్ల, ప్రధానిని వ్యతిరేకించడానికి కోర్టులు కూడా వెనుకాడలేదు. ఈ నేపథ్యంలో ఇందిరాగాంధీ ఎన్నికను సవాలు చేయడం, అలహాబాద్ హైకోర్టు తీర్పునివ్వడం వీటి పర్యవసానాలుగా ఇందిరాగాంధీ భావించారు. అందుకే తమ ప్రభుత్వం "ప్రజా సంక్షేమాన్ని వీడింది" అనే దుష్ప్రచారం జరుగుతోందని, తమది సంక్షేమ ప్రభుత్వమని సరాసరి రాజ్యాంగ పీఠికలో సామ్యవాదం అని పదాన్ని జోడించి రుజువు చేసుకున్నారు. అయితే ఈ సామ్యవాదం అనే పదాన్ని చేర్చిన తర్వాతనే, 1976లో "సమాన పనికి సమాన వేతనం" అనే చట్టం చేయబడింది. ఎమర్జెన్సీ విధింపు కూడా రాజ్యాంగంలోని 352 అధికరణం ద్వారా సాధ్యపడిందని మరిచిపోరాదు. ఆనాటి రాజ్యాంగాన్ని చీకటి అధ్యాయంగా ప్రస్తావించేవారు మరోవిషయాన్ని మర్చిపోతున్నారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో అనేక కొత్త రాష్ట్రాలు సృష్టించబడ్డాయి. కానీ మొదటిసారి రాష్ట్ర హోదా కలిగిన జమ్మూ కాశ్మీరును కేంద్రపాలిత ప్రాంతానికి కుదించడం కూడా ఎమర్జెన్సీకి తక్కువేమీ కాదు. ఆండ్ల తర్వాత కూడా రాష్ట్ర హోదాను కల్పించకుండా ఎన్నికైన ప్రభుత్వానికి నామమాత్రపు అధికారు లతో కేంద్ర ప్రభుత్వమే అధికారాన్ని శాసిస్తూ, అక్కడి ప్రజలకు తీరని అన్యాయం చెయ్యట్లేదని చెప్పలేం. ఆర్టికల్ 370 రద్దు చేయడానికి జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను తీసివేయడానికి సంబంధమే లేదు. ఏదో విపత్తుకు భయపడి 2019లో కేంద్రం జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చిందని, అలా మార్చడం దేశ చరిత్రలో ఓ చీకటి అధ్యాయమనేది కాదనలేము. ఏకపక్ష ధోరణితో ప్రతిపక్షానికి, ప్రభుత్వ పక్షానికి అవకాశం లేని పరిమిత స్వేచ్ఛపై పుల్వామా నుండి పహల్గామ్ వరకు తూటాలు కురుస్తూనే ఉన్నవి. అందుకే ప్రతిఅంశంపై ద్వేష భావనతో కాకుండా దీర్ఘాలోచనతో స్పందించడమే ఇప్పుడున్న పరిస్థితుల్లో సముచితం.

# మూడు పార్టీల నోట అదే పాట

తెలంగాణ రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కింది. రాబోయే శాసనసభ ఎన్నికల కోసం మూడేళ్ల ముందు నుండే మూడు ప్రధాన రాజకీయ శక్తులు– కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ – ఒకే రాగాన్ని ఆలపిస్తున్నాయి: "100 సీట్లు మావే!". అసలు 119 స్థానాలున్న రాష్ట్రంలో ముగ్గురూ మెజారిటీ సాధిస్తామంటూ ధీమాగా ప్రకటించడమంటే ప్రజలను ప్రభావితం చేయాలన్న ప్రయత్నమా? లేక వాస్తవ రాజకీయ శక్తిని చూపించే వ్యూహమా? ఇప్పుడు ప్రధాన ప్రశ్న అదే. అయితే ఇది ఇక 119 సీట్లే గల రాష్ట్రం కాదు. ఓటర్ల సంఖ్య పెరగడం, నియోజక వర్గాల మధ్య జనాభా అసమతుల్యత, రాజ్యాంగం లోని 2002 మూడవ షెడ్యూల్ (84వ సవరణ) ప్రకారం (2002లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా, 2001 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2026 వరకు స్తంభింప జేయ బడింది) 2026 తరువాత జనాభా లెక్కల ఆధారంగా తిరిగి నియోజక వర్గాల పునర్విభజన జరగవచ్చున్న అంచనాల నేపథ్యంలో తెలంగాణలో 153 నియోజకవర్గాలు ఉండే అవకాశంపైనే చర్చ మొదలైంది. కొన్ని అధికార పార్టీ నేతల ప్రకటనల ప్రకారం ఈ దిశగా కేంద్రం కూడా ఆలోచిస్తోందన్న సంకేతాలున్నాయి. 34 కొత్త నియోజకవర్గాలు వస్తే, సీట్ల సంఖ్యను దాటి అధిక మెజారిటీ సాధించడం రాజకీయ శక్తులకు మరింత ప్రాధాన్యం పొందిన లక్ష్యంగా మారుతుంది. ఈ నేపథ్యంలో "100 సీట్లు మావే" అన్న మాట ఒకప్పుడు ఊహా గానంగా కనిపించినా – ఇప్పుడు అనేక పార్టీలు తమ రాజకీయ వ్యూహాల ఆధారంగా వాస్తవంగా తలపోస్తున్న అంచనాలుగా మారింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇది మొదటి ప్రభుత్వం. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చెదరగొట్టి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, యవతను ఆకర్షించే శైలితో పాలన సాగిస్తోంది. బడ్జెట్ పరిమితులు, కేంద్ర మద్దతు లేకపోవడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, హామీల అమలు విషయంలో మొదటి ఏడాదిలోనే స్పష్టమైన సంకేతాలు ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. పాఠశాలల పునర్నిర్మాణం (మనా ఊరు–మన బడి), విద్యుత్ సరఫరా, రైతు రుణమాఫీ, రైతు బంధు మొదలైన వాటి అమలు ప్రారంభ దశలో ఉంది. అయితే గ్రామీణ స్థాయిలో పరిపాలన యంత్రాంగం సజావుగా నడవక పోవడం, రాజకీయ పదవుల నియామకాల్లో అసమతుల్యత – వీటిపై అసంతృప్తి కూడా ఉంది. అన్నింటినీ మించి వివిధ జిల్లాలలో నేతల మధ్య ఆధిపత్య పోరు, అంతర్గత అసమ్మతులు, అసంతృప్తులు రాష్ట్ర నాయకత్వానికి మింగుడు పడని అంశాలుగా మారాయి.అయినప్పటికీ, కాంగ్రెస్‌కు లభించిన ప్రజాదరణ రాజకీయంగా మరింత గట్టి పడాలంటే – అభివృద్ధి, సంక్షేమం, నియామకాల విషయంలో నిర్దిష్టత, పారదర్శకత ఉండాలి. అలాంటి ఫలితాలు కనబడితే – రాబోయే 153 సీట్లపై 100కు పైగా గెలుపు" అనే ధైర్యానికి వచ్చే ఆశావాదం ఉంది. మరోవైపు, ఓటమిని ఎదుర్కొని మళ్లీ దూకుడు పంథా లోకి దిగిన బీఆర్ఎస్ పార్టీకి ఇది ఓగొప్ప ఆత్మ పరిశీలనా దశ. రాష్ట్రం ఆవిర్భవానికి కారక శక్తిగా గుర్తింపు పొందిన ఈ పార్టీ, 2014, 2018లో ఘన విజయాల తరువాత 2023లో అధికారాన్ని కోల్పోయింది. ఎన్నికల సమయంలో "మళ్లీ మేమే" అని చెప్పిన పార్టీ అధినేతకు ఈ ఫలితాలు తీవ్రమైన వ్యక్తిగత, రాజకీయ ఎదురుదెబ్బ. అధినేత తనయ జైలు పాలు కావడం, కేసీఆర్, కెటిఆర్, హరీశ్ రావులపై విచారణల పర్వాలు భారసాను నిత్యం కలవర పెడుతున్న అంశాలు. వీటికి ప్రతిస్పందనగా పార్టీలో నేతల మధ్య స్థాయిని మళ్లీ నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా – గ్రామీణ స్థాయిలో ప్రజల్లో విస్తరించిన అసంతృప్తిని పరిష్కరించడమే ప్రధాన కర్తవ్యంగా మారింది. పునర్నిర్మాణంలో కేటీఆర్, హరీష్ రావు వంటి యువ నాయకత్వం పార్టీని నూతన దిశగా నడిపించాలనే శ్రమిస్తోంది. ఇది పూర్తిగా కార్యాచరణగా మారితే – బీఆర్ఎస్ మరోసారి ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉంది. పైగా, పునర్విభజన వల్ల కొత్త నియోజకవర్గాల రాకతో గ్రామీణ ప్రాబల్యాన్ని మళ్ళీ సంపాదించేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఉంటుంది. అయితే ప్రజల్లో మళ్లీ విశ్వాసం పొందాలంటే, గత పాలన వైఫల్యాలపై స్పష్టమైన సమీక్ష, మార్పు ఉండాలి. లేకపోతే, "100 సీట్లు మాదే" అన్న నినాదం క్యాడర్ స్థాయిలో వినిపించినా, ఓటర్లను మోసగించ దగిన వాస్తవం కాదు. ఇక బీజేపీ విషయానికొస్తే, రాష్ట్రంలో ఇప్పటికీ ప్రాథమిక స్థాయిలో స్థిరమైన సామాజిక బలముండక పోవడం, నాయకత్వ నిర్దిష్టత లేకపోవడం సమస్యలు కావచ్చు. అయినా పార్టీ భావోద్వేగంతో నడుస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న స్థాయి, మోదీ నేతృత్వానికి ఉన్న ప్రజాదరణ, హిందుత్వ గణనీయత వంటి అంశాలతో రాష్ట్రంలో ప్రజా మద్దతు పొందే ప్రయత్నం కొనసాగుతోంది. మున్సిపల్, లోకసభ ఎన్నికలు, రాష్ట్ర శాసనసభ సాధారణ, ఉప ఎన్నికలు వంటి వాటిలో అనుకోని విజయాలతో పార్టీ ఆశావాదం పెరిగింది. బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి, ధర్మపురి అరవింద్ వంటి నేతల, రాష్ట్ర నూతన అధ్యక్షుని మధ్య సమన్వయ లోపం, సంఘటిత, సుస్థిర కమాండ్ లేకపోవడం, పల్లె ఓటర్ల వద్ద పార్టీకి స్పష్టమైన హామీలు లేని పరిస్థితి – బీజేపీకి ప్రధాన సవాళ్లుగా నిలుస్తున్నాయి. కానీ, కేంద్ర పునర్విభజన దిశగా అడుగులు వేస్తే – బీజేపీకి 34 కొత్త నియోజకవర్గాల్లో "కమల కదలిక" సృష్టించే అవకాశాన్ని చూపించవచ్చు. అదే సమయంలో ప్రాంతీయ సమస్యలకు పునాదులపై గళమెత్త గలిగితే – కొత్త ఓటింగ్ బేస్‌ను సృష్టించేందుకు శ్రమించవచ్చు.ఇవన్నీ చూస్తే, మూడు ప్రధాన పార్టీలు ఒక్కొక్కటీ 100 సీట్లు అంటూ ప్రచారం చేస్తున్నప్పటికీ, ప్రజలు మాత్రం విభిన్నంగా ఆలోచిస్తున్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చని అనుభవం, ప్రాధాన్యత లేని అభ్యర్థుల ఎంపిక, నియోజకవర్గాల్లో ప్రజలకు కనిపించని నాయకత్వం వంటి అంశాలు గతంలో ఓటర్లను తీవ్రంగా నిరాశ పరిచాయి. ఇప్పుడు వారికి మాటలు కాదు, పని చేస్తేనే నమ్మకం. నియోజకవర్గ విభజన వల్ల వచ్చే మార్పులు, ప్రజాభిప్రాయ దిశలు – అన్నింటికీ మించి ప్రజలకు అనుభవం ముఖ్యం. కొత్త సీట్లు రావడం ఒక రాజకీయ అవకాశమైతే – ప్రజలకు ఇది ఓ కొత్త ఆశ. పాలన ఎలా ఉంటుందో, స్థానిక సమస్యల పరిష్కారం ఎటు పోతుందో అన్న అంచనాల ఆధారంగా ఓటింగ్ తీరును తీర్చిదిద్దే అవకాశం ఎక్కువ. అందుచేత, "100 సీట్లు మావే" అన్న నినాదం రాజకీయ నాయకులకు ధైర్యాన్ని నింపే మాట అయి ఉండొచ్చు. కానీ ప్రజలకు మాత్రం ఇది ఒకే మాట కాదు. వారికీ అవసరమైనది: ఆచరణలో మార్పు, పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో గమ్యం, నాయకత్వంలో నమ్మకం. 153 సీట్ల వేదికపైకి మారిన తెలంగాణ ఎన్నికల రాజకీయ యుద్ధంలో గెలుపు కేవలం నినాదాల ద్వారానే కాదు – ప్రగతిశీల ప్రజానీకానికి తగిన నాయకత్వాన్ని ప్రతిబింబించగల విశ్వసనీయత ద్వారానే సాధ్యమవుతుంది.

# మౌన శిలలు... మానవ నాగరికతకు మూలస్తంభాలు




ఈ భూమి చరిత్రను అక్షరాలుగా వాచకంగా మోస్తూ, మౌనంగా పలికించే జీవన శిలలే రాళ్లు. ప్రకృతి వైవిధ్యానికి ఆధారంగా నిలిచే ఈ ఘన పదార్థాలు, భూమి ఆకృతిలో మౌలిక పాత్ర పోషించడమే కాక, మానవ నాగరికత నిర్మాణానికి మూల స్తంభాలుగా నిలిచాయి. ప్రతి సంవత్సరం జూలై 13న అంతర్జాతీయ రాక్ దినోత్సవంగా నిర్వహించబడే ఈ సందర్భంగా, శిలల ప్రాముఖ్యతను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించి, వాటి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం. రాళ్లు అనేవి కొన్ని లక్షల నుండి కోట్ల సంవత్సరాల భూగర్భ ప్రక్రియల ఫలితంగా ఏర్పడిన సహజ ఘన పదార్థాలు. ఇవి భూమి లోపల నుండి వెలువడిన లావా చల్ల బడడం, వాతావరణం కారణంగా వేరు చేయబడిన అవశేషాల సమాహారం,

లేదా అధిక ఉష్ణోగ్రత, పీడనాల వల్ల తాలూకు రూపాంతరాలే. భౌగోళికంగా రాళ్లను మూడుగా విభజిస్తారు – ఆగ్నేయ శిలలు, అవక్షేప శిలలు, రూపాంతర శిలలు. ఈ శిలలు మనకు భూమి చరిత్రను పఠించ గలిగే ఆధారాలను అందిస్తాయి. శిలాజాల్లో దాగి ఉన్న పురాతన జీవరాశుల అవశేషాలు, శిలా చిత్రాలు, రాతి లిపులు మానవ పరిణామ క్రమానికి దృశ్య రూపంగా మారాయి. ఈ కారణంగా శిలాజ శాస్త్రం, భూగోళ శాస్త్రం, ఖనిజ శాస్త్రం వంటి అనేక శాస్త్రీయ శాఖల అభివృద్ధికి శిలలు ప్రాథమికంగా ఉపయోగ పడుతున్నాయి. నిర్మాణ రంగంలో శిలల ప్రాధాన్యత అత్యంత ప్రాచీనమైంది. హరప్పా, మోహెంజొదారో నుండి ఖజురాహో, ఎలోరా, మహాబలిపురం వరకు – భారత దేశపు నిర్మాణ వారసత్వానికి శిలలే పునాది. ఆధునిక యుగంలోనూ గ్రానైట్, మార్బుల్, బసాల్ట్ వంటి శిలలు ఇళ్ల నిర్మాణం, వంతెనలు, రహదారులు, మెట్రో నిర్మాణాల్లో విస్తృతంగా వినియోగించ బడుతున్నాయి. ఒక అంచనా ప్రకారం, ప్రపంచ నిర్మాణ రంగంలో దాదాపు 60 శాతం వరకు ప్రకృతి శిలలు ఉపయోగించ బడుతున్నాయి. ఆర్థిక పరంగా శిలలతో కూడిన ఖనిజ సంపద ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగం. యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్ సర్వే గణాంకాల ప్రకారం, ప్రపంచ ఖనిజ మార్కెట్ విలువ సుమారు 1.5 ట్రిలియన్ డాలర్లు. భారత్‌లో 2023–24 ఆర్థిక సంవత్సరానికి గనుల పరిశ్రమ విలువ ?1.8 లక్షల కోట్లుగా నమోదైంది. బంగారం, వెండి, వజ్రాలు, రత్నాలు వంటి విలువైన ఖనిజాల ఎగుమతులు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదాయం రూపంలో తీసుకు వస్తున్నాయి. పరిశ్రమలలో సిమెంట్, గాజు, సిరామిక్, స్టీల్ తయారీ వంటి రంగాల్లో శిలలు ముడి సరుకులుగా కీలకంగా ఉంటాయి. వ్యవసాయ రంగంలో సున్నపురాయి వంటి శిలలు నేల ఆమ్లత్వాన్ని తగ్గించడంతో పాటు నేల సారాన్ని మెరుగు పరుస్తాయి. పర్యావరణ పరంగా, శిలల పొరలు నీటి వడపోతను నియంత్రిస్తూ భూగర్భ జల నిల్వలకు సహాయ పడతాయి. ఇది నీటి భద్రతకు కూడా మూలాధారంగా మారుతోంది. శిలలు కేవలం భౌతిక వనరులుగా మాత్రమే కాక, కళా వారసత్వానికి ప్రతీకగా కూడా నిలుస్తున్నాయి.

భారతదేశ శిల్ప కళలో శిలలపై చెక్కిన దేవతా విగ్రహాలు, శిలా రూపాలు, ఆలయ నిర్మాణాలు ప్రపంచ కళా రంగానికి గర్వకారణంగా నిలిచాయి. యునెస్కో గుర్తించిన వారసత్వ క్షేత్రాలలో చాలా శిలా నిర్మాణాలే. రత్న శిల్పం, శిలాజ చిత్రలేఖనం వంటి కళారూపాలు భారత దేశానికే ప్రత్యేకమైనవి. ఒక్కో రత్నం ఒక తాత్విక భావనను, ఒక నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇటీవలి కాలంలో శిలల వినియోగం అనియంత్రితంగా పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 55 బిలియన్ మెట్రిక్ టన్నుల శిలలు తవ్వబడు తున్నాయి. ఇందులో అత్యధిక భాగం నిర్మాణ రంగం కోసం వినియోగించ బడుతోంది. ఈ విపరీత తవ్వకాలు భూమి వైవిధ్యాన్ని భంగపరిచే ప్రమాదం కలిగిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నియంత్రణలు లేవడం, అక్రమ మైనింగ్ పెరుగుతుండటం పర్యావరణాన్ని తీవ్రమైన ముప్పుకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ రాక్ దినోత్సవం మానవాళికి శిలా సంపదపై చైతన్యం కలిగించే సందేశంగా మారుతుంది. విద్యా సంస్థలు శిలాజాల ప్రదర్శనలు, వర్క్ షాప్‌లు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ వచ్చు. పాలకులు శిలా పరిరక్షణకు నిబంధనల రూపకల్పన చేయడం ద్వారా ప్రకృతి పరిరక్షణకు మద్దతు ఇవ్వాలి. ప్రపంచంలోని ఐస్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో ప్రకృతి శిలా నిర్మాణాలను రక్షిత జియోపార్కులుగా అభివృద్ధి చేస్తూ వాటిని విద్య, పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దుతున్నారు. భారత్ లోనూ ప్రస్తుతం రెండు గ్లోబల్ జియోపార్కుల ప్రాజెక్టులు యునెస్కో పర్యవేక్షణలో ప్రారంభ దశలో ఉన్నాయి. ఇవి భవిష్యత్తులో శిలా సంరక్షణకు ఆదర్శంగా మారే అవకాశం ఉంది. ఈ సమగ్ర దృష్టితో చూస్తే, శిలలు మన మౌలిక అస్తిత్వానికి మూలంగా ఉన్న శాశ్వత ఆధారాలే. అవి భూమి చరిత్రను తెలియజేసే మూగ వచనాలు, మన సంస్కృతికి ప్రతీకలు, మానవ అభివృద్ధికి మార్గదర్శకాలు.

అంతర్జాతీయ రాక్ దినోత్సవం ఈ అర్థాలను గుండె నిండా గుర్తుచేసే సందర్భం. ఈ రోజును మనం ఒక పరివర్తనా దినంగా మార్చాలి – శిలలను కాపాడుదాం, అవగాహన పెంచుదాం, భవిష్యత్తును పరిరక్షిద్దాం. శిలలు... నిశ్శబ్దంగా మాట్లాడే భూమి జీవగాథలు. వాటిని అర్థం చేసుకుని, భవిష్యత్తు తరాలకు వినిపించేలా చేయడం మన బాధ్యత.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంటు ను తక్షణమే విడుదల చేయాలి.

**-ఏఐఎఫ్ డీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు.**




నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 12 నర్సంపేట ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎఫ్ డీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చొరవ చూపాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న విద్యాసంస్థల్లో సమస్యలు పేరుకుపోయాయని , విద్యాశాఖ అధికారులు , ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యల సాధన కోసం కృషి చేయాలి అన్నారు. నిధులు విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే రకంగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై నిఘా పెంచి ఫీజుల నియంత్రణకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని డివిజన్ కేంద్రంలోఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రధానమైన విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం కూడా సిగ్గుచేటన్నారు. లేని యెడల తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు, జిల్లా కమిటీ సభ్యులు సాగర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా శాఖమూరి. హరిబాబు.



ఖానాపురం జూలై 12 వుదయం ప్రతినిధి ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి శాఖమూరి హరిబాబును నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో ఎంపిక చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రెండవసారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నన్ను ఎంపిక చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు పత్రికా ముఖంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నూతన మండల అధ్యక్షుడు తెలిపారు.

# దొడ్డా మల్లికార్జున్ కు “తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం

**-రంగస్థల పద్యనాటక కళారంగంలో విశిష్ట కళకు గౌరవం**

జులై 12 భూపాలపల్లి వుదయం ప్రతినిధి తెలుగు సాహిత్యం, నాటకరంగ అభివృద్ధికి అత్యున్నత స్థాయిలో కృషి చేసిన ప్రముఖులు అందుకునే తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం %-% 2025 ను ఈ సంవత్సరం భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన రంగస్థల పద్యనాటక కళాకారుడు దొడ్డా మల్లికార్జున్ అందుకున్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏడాదీ దేశవ్యాప్తంగా వివిధ కళారంగాలలో విశేష కృషి చేసిన సృజనశీలులను గుర్తించి, ఈ జాతీయ స్థాయి పురస్కారాన్ని అందజేస్తూ వస్తోంది. దొడ్డా మల్లికార్జున్ పద్యనాటక రంగంలో చేస్తున్న కృషి అనిర్వచనీయమని, పద్య నాటకాలకు నూతనోత్తేజం కలిగించడంలో ఆయన పాత్ర ప్రత్యేకమైనదని వేదిక నిర్వాహకులు తెలిపారు. అనేక పద్యనాటకాలను ప్రదర్శించడం, నటనలో గాఢతను కలిగించడం ద్వారా ఆయన ఈ కళారంగాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. పురస్కారం ప్రదానోత్సవం హైదరాబాద్లో ఘనంగా నిర్వహించబడింది. సాహితీవేత్తలు, కళాకారులు, విశిష్ట అతిథులు పాల్గొన్న



ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ కు సన్మానపూర్వకంగా బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ పురస్కారంతో పద్యనాటక కళారంగంలో మల్లికార్జున్ కృషికి మరింత గుర్తింపు లభించినట్టు వేదిక నిర్వాహకులు పేర్కొన్నారు.

# నర్సంపేట శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉచిత మెగా వైద్య శిబిరం.



నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 12. నర్సంపేట పట్టణంలోని శ్రీ భూ నీళా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో శనివారం రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో 110 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందులం పంపిణీ నిర్వహించినారు. అజర హాస్పిటల్స్ వైద్యులు బిపి షుగర్ జనరల్ చెకప్ చేసి తగురీతిలో మందులు ఉచితముగా పంపిణీ చేయడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన అర్చకులు ముడుం బై రామాను జాచార్యులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలతో పాటు ప్రజలకు అవసరమైన ఆరోగ్యానికి కాపాడుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని దానిలో భాగంగానే ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 110 మంది వారి యొక్క ఆరోగ్యాన్ని పరీక్షించుకొని బీపీ షుగర్ టెస్ట్ చేయించుకుని అజర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వారికి ఉచిత మందులు పంపిణీ కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఒక ఆలయం బాగుంటే దానిపై ఎన్నో కుటుంబాలు ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనాన్ని సాగిస్తాయని సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకుంటూ, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి దాన్ని ఎల్లవేళలా కాపాడుకోవాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బ రమేష్, వేంశెట్టి శ్రీనివాస్, రామ గోని సుధాకర్, చింతల్ నిరంజన్, సింగిరి కొండ రవీందర్, లు పాల్గొని వైద్యులను సత్కరించి సన్మానం చేయడం జరిగింది.

# రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిని కలిసిన పేట నాయకులు



నారాయణపేట టౌన్ జూలై 12(వుదయం ప్రతినిధి) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావుని మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ ఆధ్వర్యంలో నారాయణపేట బిజెపి నాయకులు శనివారం కలిశారు.రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ పాండు రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్, రఘు రామయ్య గౌడ్, లక్ష్మీ శ్యాం సుందర్ గౌడ్, మహబూబ్ అలీ,బాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం.

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42%రిజర్వేషన్ ఆర్డినెన్స్ మార్గంలో.మంత్రివర్గ నిర్ణయం చారిత్రాత్మకం.**
**-బీసీ వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి.**
**-ఒక బీసీ బిడ్డగా.కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నందుకు గర్వ%శీ% గా ఉందన్న**
**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.**
**- ధన్యవాదాలు తెలిపిన టేకుమట్ల కాంగ్రెస్ నేతలు.**

జులై 12 భూపాలపల్లి వుదయం ప్రతినిధి రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న జీపంచాయతీరాజ్ చట్టం 2018ను సవరించి ఆర్డినెన్స్ తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లు వర్తింపచేస్తారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి తమ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులకు మరీ ముఖ్యంగా భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించి.అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున మిఠాయిలు వంచుకొని సంబరాలు నిర్వహించుకోవడం జరిగిందని



సతీష్ గౌడ్ తెలియజేశారు. రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం. ఈ సందర్భంలో ఇంత గొప్ప పార్టీలో ఒక బీసీ నాయకుడుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని సతీష్ గౌడ్ తెలిపారు.గత అసెంబ్లీ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి,అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు,ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.విద్యా, ఉద్యోగరంగం తో పాటు రాజకీయంగా,ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు %ు% పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల కల సహకారం



లక్షెటిపేట, జులై 12 (వుదయం ప్రతినిధి): గత పది సంవత్సరాల నుండి పేదల సొంతింటి కల సహకారం కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల తో కల సహకారం అవుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని 5వ వార్డులో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు 5వ వార్డు అధ్యక్షులు నవాబ్ ఖాన్ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, ఎస్సీ సెల్ కార్యదర్శి గుత్తికొండ శ్రీధర్, సూరం చంద్రమౌళి, అమీర్ ఖాన్, సయ్యద్ హాజీ, రియాజ్, సైఫ్, గరిసె రవి, శ్రీకర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలి : ఏఐఎస్ఎఫ్

**-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**



హసన్ పర్తి, జులై 13,(వుదయం ప్రతినిధి) : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భీమారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ భీమారం ఏరియా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎస్వీఎస్ సర్కిల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల భాను ప్రసాద్ మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న 7000 కోట్ల రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులని ఫీజులు చెల్లించాలని తీవ్రమైన ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఎగ్జామ్స్ రాయడానికి అనుమతి ఇవ్వడం లేదని, దీనివల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరమైతున్నారని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్యమని వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా కేంద్రంలో ప్రధాన విద్యా కేంద్రంగా ఉన్న భీమారంలో పెరిగిన విద్యార్థుల సంఖ్య కనుగుణంగా ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని, భీమారం కేంద్రంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ దందాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలునిర్వహిస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ భీమారం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు బొంకూరి భాను, పి సుధీర్, భీమవరం ఏరియా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, అక్షయ్ ,రాజు, కొట్టే వంశీలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి మైసమ్మ ఆలయ ముఖ ద్వారం ఏర్పాటు

రామకృష్ణాపూర్/జూలై 12 (వుదయం ప్రతినిధి) క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాంధారి మైసమ్మ ఆలయం సమీపంలో మందమర్రి ఏరియా సింగరేణి సహకారంతో కమిటీ సభ్యులు ముఖ ద్వారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ 2004 సంవత్సరంలో బొక్కలగుట్ట హైవే రోడ్డు ఆనుకోని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేయడం జరిగిందని, అప్పటి నుండి ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరగడంలేదన్నారు.ఈ నెల 20 తేదీన గాంధారి మైసమ్మ జాతర జరుగుతుందని భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో నిర్వహించే ఈ బోనాల జాతరకు సింగరేణి, ఫారెస్ట్ అధికారులతో పాటు క్యాతనపల్లి



మున్సిపాలిటీ అధికారులు అన్ని రకాలుగా సహకారాలు అందిస్తున్నారని, ఈ సంవత్సరం కూడా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గుర్తింపు సంఘం నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా జులై 12 (వుదయం ప్రతినిధి): టాస్ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ అవకాశాలను అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, టాస్ రాష్ట్ర ప్రతినిధి వెంకటయ్య లతో కలిసి ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ సంబంధిత కరపత్రాలు, గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టాస్ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశాన్ని ఆసక్తి గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్ జిల్లా సమన్వయకర్త అశోక్, డి. ఆర్. పి. సుమన్, ఎడ్యుకేట్ గర్ల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అహ్మద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క కృషి తో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

మధిర జూలై 12 (వుదయం ప్రతినిధి) మధిర మండలం మల్లారంలో స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఇల్లు లేని నిరుపేదలకు గ్రామంలో 12 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయినవి. ఆ ఇండ్లకు శంకు స్థాపన కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సోరంశెట్టి కిషోర్ పాల్గొని ఆనాడు బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో అనేకమంది ఇల్లు లేని సమస్యను బట్టి విక్రమార్కకి చేరవేయగా ఆనాటి హామీల్లో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం నేడు అమలపరుస్తున్న సందర్భంగా చాలా సంతోషంగా ఉందని ఇది నిజంగా పేదలకు పండగ లాంటి వాతావరణం అని మధిర నియోజకవర్గ ప్రజలు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ అక్తార్, గ్రామ పంచాయితీ సెక్రటరీ మరియు మధిర మండల కాంగ్రెస్ నాయకులు



నిడమనూరు వంశి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరివేద రాంబాబు,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంగర వెంకటేశ్వరరావు, కొంగర రమేష్, మొగిలి రమేష్ మధిర సొసైటీ డైరెక్టర్ కొంగర రమేష్,ఇందిరమ్మ కమిటీ వెంగళ పరుశురాం, దారెల్లి ప్రసాద్, గొల్లమందల మాణిక్యం మొగిలి తిరుపమ్మ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఆర్పీఎఫ్ సంతోష్ కుటుంబానికి రూ. 50 వేలు అందజేత

పెద్దవంగర, జూలై 12 (వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగులు గొప్ప ఔదార్యాన్ని చాటుకున్నారు. మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన వేముల సంతోష్ సీఆర్పీ గా ఎమ్మార్సీలో విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల అతని భార్య ఝాన్సీ, తండ్రి లక్ష్మణ్ ఇరువురు ఒకే రోజు మృతి చెందారు. ఆయన కు కుమారుడు అఖిల్ తేజ్, కుమార్తె అభిదామిని ఉన్నారు. స్నేహితుడి కుటుంబాన్ని ఎస్ఎస్ఏ ఉద్యోగులు అండగా నిలిచారు. సంతోష్ కుటుంబాన్ని వారు పరామర్శించి, రూ. 50 వేలు పాప పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ పత్రాలను తొర్రూరు ఎంఈవో మహంకాళి బుచ్చయ్య చేతుల మీదుగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష రాష్ట్ర



ఉపాధ్యక్షుడు మల్లేష్, జానకి రాములు, జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న, ఉపాధ్యక్షుడు బాబులాల్, సీఆర్పీలు రంగన్న, రమేష్, నిరంజన్, అనిల్, శ్రీనివాస్, బాలాజీ, వీరాస్వామి, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలించిన పిసిసి నాయకులు



తుంగతుర్తి, జూలై 12(వుదయం జిల్లా ప్రతినిధి) : తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ నెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొనే బహిరంగ సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బోనగిరి పార్లమెంట్ ఇంచార్జులు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నూతి సత్యనారాయణ గౌడ్, ఈ.వి. శ్రీనివాస్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు నరేష్, పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 9 మండలాలు, 2 పురపాలక సంఘాల అధ్యక్షులు బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంగా పనిచేయాలని నేతలు సూచించారు. అనంతరం సభావేదిక ఏర్పాట్లను నేతలు పరిశీలించారు.

# మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దు

**-పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



హనుమకొండ, జూలై 12(వుదయం జిల్లా ప్రతినిధి) : వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారని, అటువంటి ప్రమాదాల్లో వారు స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవిచూస్తున్నాయని, ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరఫున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ చర్యల్లో భాగంగా ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులకు చిక్కిన వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి, వారి తప్పిదానికి తగిన శిక్షలు విధించబడుతున్నాయని కమిషనర్ తెలిపారు. జూలై 05వ తేదీ నుండి వారం రోజుల్లో జరిగిన తనిఖీల్లో మొత్తం కేసులు 490 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కేసులు నమోదు అయ్యాయి. ఇందులో 22 మంది వాహనదారులకు కోర్టు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా, మిగితా మొత్తం వాహనదారులు కోర్టు కు 4,46,800/- జరిమానా చెల్లించారు. ఇందులో హన్మకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో 182 కేసులు నమోదు కాగా, 8మందికి జైలు శిక్ష పడగా, 2,05,100/-రూపాయల జరిమానాను కోర్టు చెల్లించారు. ఇదే రీతిలో వరంగల్ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో కేసుల126 కేసుల్లో,9మందికి జైలు శిక్ష పడగా, 1,55,000/- జరిమానా, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 125 కేసుల్లో ఐదుగుకి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో 1,16,700/- జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వాహనదారులకు సూచిస్తూ %-% "మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు. వాహనదారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ పోలీసుల ప్రధాన లక్ష్యం" అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు కృతజ్ఞతలు

**-కందూరి అయిలయ్య బీసీ జిల్లా అధ్యక్షులు**



కుకునూర్ పల్లి 12జూలై/వుదయం: ఈరోజు విలేకరుల సమావేశంలో అయిలయ్య మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడ లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కులగనన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లను కేమినేట్ ఆమోదం పొందినది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీలు కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉంటామని హామీ ఇస్తున్నారు ఇంతకుముందు ఏ ప్రభుత్వం తీసుకొని నిర్ణయాన్ని ఎస్సీ సంఘాలు ఎస్సీ వర్గీకరణ కావాలని ఎన్నో ఉద్యమాలు ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్నా కానీ ఏ ప్రభుత్వం చేయని ఎస్సీ వర్గీకరణ చేసి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు సీఎం రేవంత్ రెడ్డికి మరియు గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి గారికి లకుడారంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అండాలమ్మ నాగపురి మురళి పత్తిరి రాము స్వామి చిరమైన మహేష్ గ్రామ అధ్యక్షులు మంజ స్వామి దేవి భూపాల్ కందూరి రాజు అక్బర్ కరుణాకర్ ఎర్ర రాజు పెంటయ్య ఎల కొండయ్య ఎర్ర నరసయ్య గర్భ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పేదల పక్షాన కడవరకూ నిలబడేది యర్రజెండా నే.

**-సీ పీ ఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సంబశివరావు.**



వుదయం ప్రతినిధి 12 జూలై తిరుమలాయపాలెం మండలం పార్టీలకంటే ప్రజల పక్షమే ముఖ్యమని నిరూపించేందుకు సీపీఐ ఎప్పుడూ సిద్ధంగా ఉంది. పాలకులు తప్పుకుంటే ప్రశ్నించడమే కర్తవ్యం" అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణిలో జరిగిన సీపీఐ 7వ మండల మహాసభలో ఆయన మాట్లాడారు.సీపీఐ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడం ప్రజా సమస్యల పరిష్కారానికి మాత్రమేనని, హామీల అమలుపై తాము నిఘా ఎప్పటికి ఉంచుతామన్నారు. ఇప్పటి అధికార పార్టీ హామీలు నిలబెట్టుకోకపోతే ఊరుకోం. అవసరమైతే పోరాటాలు, ఉద్యమాలు చేయడంలో వెనుకాడం, అని హెచ్చరించారు.బీఆర్ఎస్ పాలన ప్రజలను మోసం చేసిందని, అలాంటి పార్టీలతో సీపీఐ కి ఏ సందేహం లేకుండా దూరంగా ఉంటుందని తేటతెల్లం చేశారు. కమ్యూనిస్టు పార్టీలు నాశనం కావాలనే కుట్రలు కేంద్ర స్థాయిలో సాగుతున్నా వాస్తవంగా ప్రజా ప్రేమే పార్టీ బలమని చెప్పారు. ఈ సందర్భంగా బత్తుల రాధాకృష్ణ మూడోసారి మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. చీమ రామకృష్ణ, గుంతేటి మాధవరావులకు సహాయ కార్యదర్శులుగా బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో మహ్మద్ మౌలానా, దండి సురేశ్, రామ్మూర్తి నాయక్ , జిల్లా నాయకులు దంతాల బాలరాజు,పగిళ్ల వీరభద్రం, కమలమ్మ, చావా వెంకటబాబు,బండారు పుల్లారెడ్డి,అబ్బు వెంకటయ్య,భూక్యా శ్రీను , వివిధ గ్రామాల నుండి వచ్చిన పార్టీ కార్యకర్తలు పాల్గొని మండల స్థాయిలో కొక్కిరేణి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చావ. వెంకటేశ్వరరావు మరియు రైతు సంఘం కార్యవర్గ సభ్యులు కొక్కిరేణి మాజీ సర్పంచ్ కామ్రేడ్ గుగ్గిళ్ళ. వీరయ్య లను స్మరించుకుంటూ జరిగిన ఏడవ సిపిఐ మహాసభను జయప్రదం చేశారు.

# జన వికాస స్వచ్ఛంద సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల వెంకన్న**



పెద్దవంగర, జూలై 12 (వుదయం ప్రతినిధి): జన వికాస స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వేముల వెంకన్న, మెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమ కోరారు. ఉప్పరగూడెం గ్రామంలో తొర్రూరు మెడికేర్ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నివాస ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ సరిత, వైద్యులు నరేష్, రాధాక్రిష్ణ, కిరణ్ కుమార్, శ్రీకాంత్, గ్రామస్తులు మేనక, రమ, తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చీరల పంపిణి



రామకృష్ణాపూర్/జూలై 12 (వుదయం ప్రతినిధి) క్యాతనపల్లి మున్సిపాలిటీ 21 వార్డు మాజీ కౌన్సిలర్ పార్వతి విజయ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంత్రి అయిన సందర్భంగా పట్టణంలోని పేద మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృదే ధ్యేయంగా మంత్రి వివేక్ పని చేస్తున్నారని తెలిపారు. రైల్వే ఫ్లై ఓవర్ వంతెనపై త్వరలోనే లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే వంతెనకు ఇరువైపుల రోడ్డు విస్తరణకు కోటి యాబై లక్షల రూపాయల నిధులను మంత్రి వివేక్ మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



ఖానాపూర్, జూలై 12(వుదయం విలేకరి) ఖానాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిని ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ శనివారం రోజున పరామర్శించారు. హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ ను ఎమ్మెల్యే పరామర్శించి ఆయనతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు.

# హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం



మధిర, జూలై 12 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖఆధ్వర్యంలో ఎస్సీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం నిర్వహించారు. శనివారం పట్టణంలోని ఎస్సీ హాస్టల్ నందు బాలుర కాలేజీ హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వర్లు, ఎస్సై కిషోర్ కుమార్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కంప్యూటర్ లెక్చరర్ కొండలరావు,వార్డెన్ వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఈనాడు విద్యార్థులు మంచి మార్గాలు ఎలా ఎన్నుకోవాలో, బాగా చదువుకొని తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం చూడాలని, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాల జోలికి వెళ్లకూడదని దానికి తగిన జాగ్రత్తలు తీసుకుని, సమాజంలో జాగ్రత్తగా ఉండాలని తెలియజేసినారు. అదేవిధంగా హాస్టల్ విద్యార్థులను చదువు, గేమ్స్, వారికున్న స్కిల్స్ ను గుర్తించి అనేక రంగాల్లో ప్రావీణ్యత పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడు వరంగల్ ప్రెస్ క్లబ్ లో మెగా హెల్త్ క్యాంపు

**-ముందస్తు స్క్రీనింగ్ లో రక్త పరీక్షల నిర్వహణ**

**-సందర్శించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ, జూలై 12(వుదయం జిల్లా ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నగర జర్నలిస్టుల కోసం మెగా హెల్త్ క్యాంపు ర్వహించనున్నారు. ఈ సందర్భంగా ముందస్తు స్క్రీనింగ్ లో భాగంగా శనివారం రోజున నిర్వహించిన రక్త పరీక్షలకు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రేపు సభ్యుల కొరకు నిర్వహించ తలపెట్టిన "మెగా హెల్త్ క్యాంప్" కోసం ముందస్తు స్క్రీనింగ్ లో భాగంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు సభ్యుల రక్త నమూనాలు సేకరించారు. ఈ పరీక్షల ఆధారంగా ఆదివారం నిపుణులైన వైద్యులు పరీక్షించి అవసరమైన వైద్యం అందించనున్నారు. ఆదివారం నిర్వహించనున్న "మెగా హెల్త్ క్యాంప్" లో భాగస్వామ్యం కావాలని ఎంఎల్ఏ రాజేందర్ రెడ్డిని కోరిన వెంటనే రక్త నమూనాల సేకరణ జరుగుతుందని తెలియజేయగా ప్రెస్ క్లబ్ కు వచ్చి జర్నలిస్టుల హెల్త్ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ జర్నలిస్టులు ఏ సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని చెప్పారు. ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అండగా నిలుస్తానని అన్నారు. కాగా ఆదివారం హెల్త్ క్యాంపు లో ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ వివేక్, డాక్టర్ కూరపాటి మధు, డాక్టర్ అనిల్ రెడ్డి, న్యూరో ఫిజీషియన్లు డాక్టర్ వినయ్ కుమార్ గౌడ్, డాక్టర్ శ్రీచరణ్, డాక్టర్ నర్సింగరావు, గ్యాస్ట్రో, ఫిజీషియన్ లు డాక్టర్ సుమన్, డాక్టర్ సుమన్, డాక్టర్ వైద్యం గౌతమ్ తదితరులు సేవలు అందించనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తెలిపారు. కార్డియాక్ డాక్టర్లతో పాటు ఈసీజీ మెషిన్లు, టూడీ ఈకో మెషిన్ సైతం క్లబ్ లో అందుబాటులో ఉంటాయని, సభ్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా మొదటి రోజు 124 మంది సభ్యులు రక్త పరీక్షలకు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం,బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, పెద్దపెల్లి వరప్రసాద్, పొడిచెట్టి విష్ణువర్ధన్, వివిధ సంఘాల నేతలు గాడిపెల్లి మధు, కంకణాల సంతోష్, వల్లాల వెంకటరమణ, తోట సుధాకర్, వర్ధెల్లి లింగయ్య, గడ్డం కేశవమూర్తి, దుంపల పవన్, అచ్యుత రఘునాథ్, మైదం సుధాకర్, కట్ట రాజు, రామకృష్ణాచారి, ప్రభాకర్, రామాచారి, సాజీద్, టీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబనికి అండగా ఫౌండేషన్ చైర్మన్ పెరుపాటి శ్రీనివాస్ రెడ్డి



వరంగల్/రాయపర్తి, జూలై 12(వుదయం జిల్లా ప్రతినిధి) : రాయపర్తి మండలం తిర్మలాయపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన బరిగేలా నర్సయ్య ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షుడు దోకుడు దేవేందర్, ఫ్యాక్స్ డైరెక్టర్ దొంతరబోయిన యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వశపాక కుమారస్వామి, వశపాక మారయ్య, వశపాక మల్లయ్య, వశపాక చిన్న యాకయ్య, దోకుడు సొమెందర్,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి


**-మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి**



వరంగల్ / రాయపర్తి జూలై 12 (వుదయం ప్రతినిధి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారంమండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థలలో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్స్,గ్రామ కోఆర్డినేటర్ల మండల స్థాయిసమీక్షసమావేశంలో తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్,మండల కోఆర్డినేటర్లు పెద్దగాని సోమయ్య,జినుగు సురేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాల్గొని రానున్న ఎన్నికలలో అవలంబించవలసిన వ్యూహాలపై సమావేశంలో పాల్గొన్న నాయకు%శీ%దరికీ దిశా నిర్దేశం చేశారు, ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులుమాట్లాడుతూరాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలందరికీ వివరించి,రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా యకులందరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగల నర్సయ్య , కుందూరు గోపాల్ రెడ్డి, విక్రం రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, యాదగిరి, ఆకుల సురేందర్రావు ,వల్లపు కుమార్ స్వామి, మల్యాల నరసింహమూర్తి,అన్ని గ్రామాల ఎంపీటీసీ కోఆర్డినేటర్లు, గ్రామ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు సాధించిన విజయం

**-టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్**



జగిత్యాల జులై 12 (వుదయం ప్రతినిధి) విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ జారీకి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం బీసీలు సాధించిన విజయమేనని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు ఆదివారం జిల్లా కేంద్రంలో టిబీసీ జేఏసీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సీనియర్ సిటీజేన్స్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డిల ఫ్లెక్సీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈసందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా ఆర్టికల్ 246 డీ 6 టీ 6 ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వంకు ఉందన్నారు ఆర్డినెన్స్ నిలువాలంటే కేంద్రం పై ఒత్తిడి తేవడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారన్నారు రిజర్వేషన్ల పెంపునకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు విశ్వముఖ చారి సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చిలుక రమేష్రాష్ట్ర కార్యదర్శి విజయ్ ఉపాధ్యక్షులు సింగం భాస్కర్ వెల్ముల ప్రకాష్ రావు మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాదులో 14 15 16 మూడు రోజులు

-జరిగే పంచకుండాత్మక చండి కుబేర యాగం కి రావాల్సిందిగా

-ఆహ్వాన పత్రిక అందజేసిన దూప దీప నైవేద్య అర్చక అధ్యక్షులు చక్రవర్తి



గద్వాల జులై 12( వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా హరిత హోటల్ నందు దూప దీప నైవేద్య అర్చక సమాఖ్య దళం జిల్లా అధ్యక్షులు ఏఐసీసీ కార్యదర్శి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుసుమ కుమారులు మర్యాదపూర్వకంగా కలిసి హైదరాబాదులో కాచిగూడ తుల్జా భవన్ లో ఈనెల జరిగే యాగం 14 15 16 తారీకులలో మూడు రోజులు జరిగే ఈ పంచకుండాత్మక చండి కుబేర పాశుపతయాగమునకు రావాల్సిందిగా పత్రికలను అందించి. ఆహ్వానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ పెద్దలు వివిధ జిల్లాల కలెక్టర్లకు అన్ని జిల్లాల తాలూకల ఎమ్మెల్యేలకు ఎంపీలకు కూడా అందరికీ అందించడం జరిగిందని అందరికి కూడా అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పలువురు నాయకులకు ఇన్చార్జ్ సరిత తిరుపతయ్య గ్రంథాలయ చైర్మన్ నీలి శీనుకు మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప షేక్షావలి ఆచారి కి మాస్టర్ మధు ఉత్తనూరు జయన్న లకు ఇట్టి కార్యక్రమానికి హాజరై లోక కళ్యానార్థం జరిగే ఈ యాగాన్ని జయప్రదం చేయాలని విన్నవించడ%శీ% జరిగింది. కార్యక్రమానికి వివిధ గ్రామాల అర్చకులు వివిధ మండలాల ఇన్చార్జి లు పాల్గొనడం జరిగింది.

# శ్రీనిధి డిగ్రీ కళాశాలలో మెహూంది పోటీలు.



మధిర, జూలై 12 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని శ్రీనిధి డిగ్రీ కళాశాల ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వై అనిల్ కుమార్ నెహ్రూ మాట్లాడుతూ ఇది శరీరంలోని వేడిని తగ్గించే గుణం కలిగి ఉంటుందని చెప్పారు. అలాగే గోరింటాకు రోగ నిరోధక శక్తిని పెంపొందించి రక్తప్రసరణను మెరుగుపరిచే లక్షణాలు ఉన్నాయన్నారు. ఈ మేరకు ఆషాడ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ ఆషాడ మాసంలో ప్రతి సంవత్సరం ఈ సాంప్రదాయాన్నికొనసాగిస్తాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు కళాశాల ఏవో సాంబశివరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీ ఎన్నిక.



ఖానాపురం జులై 12 (వుదయం ప్రతినిధి): నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మూడవసారి శాఖమూరి హరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు,మండల కార్యనిర్వాహక అధ్యక్షులు వల్లె శ్రీనివాస్, గుగులోత్ జగన్, వీరమనేని సాగర్ రావు, ఉపాధ్యక్షులు మూడు పూల్ సింగ్, ఇరుకు ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎస్.కె. లాల్ సాహెబ్, కార్యదర్శులు కోరే రాములు, మేకల వరదయ్య, ఈసం నరసయ్య పులిగిల్ల నాగరాజు, అన్నమనేని దేవేందర్ రావు, కోశాధికారి మీసం రవీందర్, కార్యవర్గ సభ్యులు ఆంగోతి వెంకన్న, ఈసం శివ, బానోతు జగన్, గుగులోత్ హరిలాల్, లకావత్ విక్రం, భూక్యా లాలు, బోడ రమేష్, బానోత్ రవి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు రాజునాయక్, ఎస్.కె కమాలుద్దీన్, నునావతో మోహన్ నాయక్, నాయకులు గిరగాని నరసయ్య, చాంద్ పాషా, గోనె రవీందర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో నీటి కొరత.

-పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి.



సత్తుపల్లి జులై 12 (వుదయం ప్రతినిధి) పెనుబల్లి మండల పరిధిలోని కొత్త లంకపల్లి గ్రామ పంచాయతీ గొల్లగూడెం ఎస్సీ కాలనీలో గత 20 రోజుల నుండి నీళ్లు రావడంలేదని ప్రజలు పంచాయతీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎస్సీ కాలనీలో గత 20 రోజుల నుండి నీళ్లు రాక ఇబ్బంది పడుతున్నామని ప్రజలు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా సదరు పంచాయతీ కార్యదర్శి పైప్లైన్ మరమ్మతులు చేయడానికి నిధులు లేవని మీరే పైప్ లైన్ గోతులు తీస్తే పైప్ లైన్ మరమతులు చేపిస్తానని చెప్పడంతో ప్రజలు పైప్లైన్ తీయించినా పంచాయతీ కార్యదర్శి పైప్ లైన్ మరమతులు చేయించడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో స్పందించి పైప్ లైన్ మరమ్మతులు చేయించి నీటి కొరత లేకుండా చేయాలని ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# తహసిల్దార్ ను బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు




జన్నారం, జూలై 12(వుదయం విలేఖరి) పురుగుల మందు తాగి చనిపోతానని బెదిరిస్తూ తహశీల్దార్ ను బ్లాక్మెయిల్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జన్నారం ఎస్సై జి.అనూష తెలిపారు. వివరాల్లోకి వెళ్తే...రోటిగూడ గ్రామానికి చెందిన కయ్యం మల్లయ్య తన కోడలు కయ్యం లావణ్య పేరు మీద పట్టా చేయడానికి తహశీల్దార్ కు దరఖాస్తు చేసుకున్నాడు.మల్లయ్య చిన్న కుమారుడు కయ్యం రామన్న శుక్రవారం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి పట్టా ఎలా మార్పిడి చేస్తావంటూ,విధులకు ఆటంకపర్చి క్రిమిసంహారక మందు తాగి చనిపోతానంటూ బెదిరించాడు. జన్నారం తహశీల్దార్ రాజమనోహర్ రెడ్డి ఫిర్యాదు మేరకు రామన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

# కెమిస్ట్రీ కి ఉజ్వల భవిష్యత్తు!



హనుమకొండ, జూలై 12(వుదయం జిల్లా ప్రతినిధి) : కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అమెరికాలో సీనియర్ శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ నీలారపు రఘుపతి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎంఎస్సీ కెమిస్ట్రీ విద్యార్థులతో కెమిస్ట్రీ విషయ పరిజ్ఞాన అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన సందర్భంగా డాక్టర్ రఘుపతి విద్యార్థులను ఉద్దేశించి కెమిస్ట్రీకి ఉజ్వల భవిష్యత్తు ఉందని, కెమిస్ట్రీలో విషయ పరిజ్ఞానము, ప్రయోగ నైపుణ్యం , టెక్నాలజీ లో పట్టు సాధిస్తే తప్పకుండా కెమిస్ట్రీలో శాస్త్రవేత్తలు అయ్యే అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకర జ్యోతి , డిపార్ట్మెంట్ అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# రోడ్డుపై బైఠాయించిన దారి బాధితులు



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్: మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలో తుళ్లూరి అప్పమ్మ తమ నివాస గృహాలకు వెళ్లే దారిని ఆక్రమించుకున్నట్లు బాధిత మహిళలు ఆరోపిస్తున్నారు.శనివారం స్థానికులు పురుగుల మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పదేండేళ్ల క్రితం స్థానిక వ్యక్తి నుంచి దారి స్థలం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.కానీ సదరు మహిళ కొన్నేళ్లుగా చుట్టుపక్కలందరితో గొడవలు పడుతూ దాడికి పాల్పడుతుందని ఆరోపించారు.పలుమార్లు పోలీసులను ఆశ్రయించినప్పటికీ న్యాయం జరగడం లేదని తెలిపారు. అప్పమ్మ తీరు మారడం లేదని,నిత్యం దుర్భాషలాడుతుందని వాపోయారు.అధికారులు చొరవ చూపి తమ నివాసాలకు దారి కల్పించాలని కోరారు.అలాగే ఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు.తమకు న్యాయం జరగకపోతే తమ ఇండ్లు అమ్ముకొని వెళ్లి పోవడం తప్ప వేరే గత్యంతరం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ నాయకులు,అధికారులు సమస్య పరిష్కరించాలని అందరూ కోరుకుంటున్నారు.

# కాంగ్రెస్ నాయకులకు పరామర్శ



పెద్దవంగర, జూలై 12 (వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, నాయకులు జాటోత్ వెంకన్నలు ఇటీవల వేరువేరు ప్రమాదాల్లో గాయపడ్డారు. వీరిని కాంగ్రెస్ మండల నాయకులు శనివారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని, ప్రజల్లోకి రావాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, దుంపల శ్యాం, బానోత్ శేఖర్, గుగులోత్ పంతులు, జాటోత్ వెంకన్న నాయక్ తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లు పై సంబరాలు.

-ప్రముఖుల చిత్రపటాలకు పాలాభిషేకం.

-సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం.

-రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి.

-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క మహేష్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు క్యాబినెట్ ఆమోదం పొందడం శుభసూచకమన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కృషివల్లే ఇది సాధ్యపడిందని ఇందుకు సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ నూతన రేషన్ కార్డుల మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు 9 రోజుల వ్యవధిలోనే తొమ్మిది కోట్ల రైతుబంధు వేయడం జరిగిందన్నారు అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా 21 వేల కోట్ల రైతు రుణమాఫీ కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిందన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప గడచిన పది సంవత్సరాల్లో ఇంత పెద్ద మొత్తంలో ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ కోరుట్ల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రోసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సురేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం.

-ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు కొండంత అండ.

-ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుంది.

-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు మల్లాపూర్ మండలం మండల కేంద్రంలో మల్లాపూర్ మండలానికి సంబంధించిన వివిధ హోదాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 13 లక్షల 30 వేల రూపాయల విలువ గల 42 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావాలని ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులకే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి: సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల రావు




మధిర జూలై 12 (వుదయం ప్రతినిధి) మధిర నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అవకతవకలను అధికారులు ఇంతేనే రీసర్వే చేసి అర్హత కలిగిన వారికే ఇందిరమ్మ ఇళ్లను మంజూరి చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లిగోపాలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం నరసింహారావు, మందా సైదులు, పడికంటి మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు అనారోగ్యానికి గురై కొలుకున్న వ్యక్తుల కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.



ఖానాపురం జూలై 12 (వుదయం ప్రతినిధి): ఇటీవలే ప్రమాదాలకు అనారోగ్యానికి గురై కోలుకున్న కుటుంబాలకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారిపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఎస్కే మైబూబి, సారయ్యలకు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మూడు పూల్ సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్ గౌడ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లేష్, బొచ్చు రాజు, ఎర్ర స్వామిదాస్, యాకయ్య, రాకేష్, రాజు, లక్ష్మణ్, ఉపేందర్, దేవేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే నాయకత్వం లక్షణాలను అలవర్చుకోవాలి




జన్నారం, జూలై 12(వుదయం విలేకరి) విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని జన్నారం ఎస్ఐడీఓ రావెన్మోహన్, ఎస్సై జి.అనూష అన్నారు. శనివారం రోజున జన్నారం పట్టణంలోని స్లేట్ పాఠశాలలో ఇన్వెస్టిచర్ సెరిమని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకుడు నైతిక విలువలు కలిగి ఉండాలని,మాతృభాషపై పట్టు సాధించడం ద్వారా ఇతర విషయాలపై పట్టు పెరుగుతుందని,భవిష్యత్ లో నాయకులు భాషా గౌరవం,సామాజిక బాధ్యతను అలవరచుకోవాలంటూ విద్యార్థులకు విలువలపై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్లేట్ గ్రూప్ ఆఫ్ ఫౌండర్ ఏనుగు సుభాష్ రెడ్డి , స్లేట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ షిరిన్ ఖాన్ , స్లేట్ ఎక్స్ లెన్స్ ప్రిన్సిపాల్ శ్యామ్‌లాల్ , స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ ఏ.రజిత రెడ్డి, కృష్ణ, ఉపాధ్యాయులు, స్కూల్ కెప్టెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ల దొంగలను పట్టుకున్న పోలీసులు

కొండపాక జూలై 12(వుదయం ప్రతినిధి):రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన కొంతమంది యువకులు ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులో ఉన్న విలువైన కాపర్ వైర్లను అమ్ముకుంటూ జల్సాలకు అలవాటు పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను చాకచక్యంగా వ్యవహరించి కుకునూరు పల్లి పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే రాజస్థాన్ రాష్ట్రంలోని భరత్ పూర్ జిల్లా, జూనతి గ్రామానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్, మహమ్మద్ షాకీర్, ప్రస్తుతం పరారీలో ఉన్న తెలిమ్ ఖాన్, సలీం అలియాస్ సోహెల్, అక్రమ్ ఐదుగురు నిందితులు జెసిబి డ్రైవర్లుగా తెలంగాణ రాష్ట్రంలోని పలుచోట్ల పనిచేస్తు మద్యం తాగుడుతో పాటు పలు వ్యసనాలకు బానిసలయ్యారు, జేసీబీ నడుపుతే వచ్చే జీతం డబ్బులు చాలకపోవడంతో దొంగతనాలకు పాల్పడ్డట్టు నిందితుల మాటల్లో తెలిసినట్టు, వీళ్లు పనిచేసే చోట్ల నిర్మానుష్య ప్రదేశాలలో ఉండే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను లక్ష్యంగా చేసుకొని రాత్రిళ్ళు ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్ వైర్ ను దొంగిలించి వాటిని అమ్ముకొని జల్సాలకు చేస్తుండేవారని పోలీసులు అనుమానం వ్యక్తం చేసారు. సిద్దిపేట జిల్లాతో పాటు కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, రాచకొండ కమిషనరేట్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోనీ మొత్తం 185 కేసులలో వీరంతా నిందితులుగా ఉన్నారు. గత నెల 27 వ తేదీన కొండపాక మండల కేంద్రంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ ను ఎత్తుకెళ్లినట్టుగా విద్యుత్ శాఖ ఏ ఈ కుకునూరు పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరుసగా అనేకచోట్ల ఇలాంటి దొంగతనాలు జరుగుతుండడంతో పాటు రైతులకు కరెంటు సరఫరాలో ఇబ్బందులు ఏర్పడడంతో దొంగలను ఎలాగైనా పట్టుకోవాలని పక్కా ప్లాన్ చేసిన గజ్వేల్ ఏసిపి నరసింహులు తన ఆధ్వర్యంలో తొగుట సిఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ ఐ శ్రీనివాస్, బేగంపేట ఎస్ ఐ మైపాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, రమణ, కానిస్టేబుళ్లు రమేష్ ,శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నరేష్ ,తిరుపతి, సతీష్, మజీద్ ,రత్నాకర్, చంద్రం, స్వప్న, వనిత, శ్రీకాంత్, రమేష్ లతో పోలీసు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు అధునాతన సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో కుకునూరు పల్లి పోలీసులు నిందితులు మహమ్మద్ అజారుద్దీన్, మహమ్మద్ షాకిర్లను పట్టుకున్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు సిపి అనురాధ తెలిపారు. నిందితుల నుంచి 272 కిలోల కాపర్ వైరు, 3,24,700 రూపాయల నగదు, ఒక మోటార్ సైకిల్, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించామన్నారుపోలీసులు. ఈ అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అతి తక్కువ సమయంలో, అత్యంత చాకచక్యంతో పట్టుకున్న కుకునూరుపల్లి ఎస్.ఐ శ్రీనివాస్ తో పాటు పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ డా బీ అనురాధ ప్రత్యేకంగా అభినందించారు.



# రాజారం గ్రామంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**బి ఆర్ ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామసహాయం. నరేష్ రెడ్డి , చావా శివరామకృష్ణ.**





తిరుమలాయపాలెం మండలం. జూలై 12(వుదయం ప్రతినిధి): తిరుమలాయపాలెం మండలంలోని రాజారాం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది.గ్రామానికి చెందిన సామ శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి అను అతను ఇంతకు ముందు బి ఆర్ ఎస్ పార్టీకి గత 15 సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే కందాలకు అనుచరుడిగా , బి ఆర్ ఎస్ పార్టీకి ఎన్నుముకగా ఉంటూ వస్తున్నారు. ఆ గ్రామంలో ఎవరికీ ఏ ఆపద వచ్చినా శీనన్నా అనగానే తన చేతనైనంత సహాయ సహకారాలు అందిస్తూ కార్యకర్తల వెంట ఉండి ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ వస్తున్నారు. అదే రాజారం గ్రామంలో గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డ్ మెంబర్ గా కూడా గెలుపొందారు . అలా గెలిచిన వీరు ఉపసర్పంచిగా బరిలో నిలవగా కొందరు పార్టీ కార్యకర్తలే అతనిని ఉపసర్పంచ్ కాకుండా అడ్డుకున్నారు. అయినా మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి మీద ప్రేమతో పార్టీ మీద మమకారంతో మొక్కవోని దీక్షతో ఒడిదిడుగులకు లోను కాకుండా ఎంతో ఓర్పుగా అన్ని కష్ట నిష్ఠు రాలనుకు ఓర్చుకుంటూ వస్తున్న క్రమంలో ఈ మధ్యనే అతనిని బి ఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరగడంతో . అతని వెంట ఉన్న కార్యకర్తలు అన్నా మేము కూడా మీ వెంటే వస్తాం మీరు ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అనటంతో ప్రజల యొక్క కష్టనష్టాలను తీర్చే టందుకు ఆత్రుత పడుతున్న సామా శ్రీనివాసరెడ్డికి , ప్రజల్లో ఆయనకున్న ఆధరా భిమానాలను చూసి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు రామసహాయం. నరేష్ రెడ్డి , చావా శివరామకృష్ణ లు శ్రీనివాసరెడ్డిని అభిమానంతో కాంగ్రెస్ పార్టీలో ఉండాలని వారే స్వయానా రాజారం గ్రామానికి విచ్చేసి వందలాదిమంది కార్యకర్తల మధ్యలో సగర్వంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. అదేవిధంగా శ్రీనివాస్ రెడ్డి తో పాటు , సామా చెన్నారెడ్డి, సామ హనుమంత రెడ్డి, గంగారెడ్డి , పరాల. గంగయ్య , మరో 25 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. జిల్లా నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి,చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా రామ సహాయం నరేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడే పార్టీ అని , కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలు పరుస్తున్న విషయాలను చూస్తున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం, ఆదరణ పెరుగుతోందని ఇక గ్రామాల్లో జరగబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన వార్డు మెంబర్ దగ్గర నుండి సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు , మొత్తం సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ఇక. బి ఆర్ ఎస్ జండా ముడుచుకోవాల్సిందేనని జోస్యం చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందాల చంద్రారెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, గంధ్ర. గోపాలరావు , యువ నాయకులు మందుల.రాజీవ్ మాజీ వార్డ్ మెంబర్లు , సర్పంచులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర్ ప్రతాప్




నారాయణపేట టౌన్ జూలై 12( వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ప్రభుత్వం వారిపై చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం వహిస్తుందని పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర్ ప్రతాప్ అన్నారు. ఈనెల 19న నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో జరిగే ప్రగతిశీల యువజన సంఘం జిల్లా జనరల్ కౌన్సిలింగ్ విజయవంతం చేయాలని యువతకు పేర్కొన్నారు. భగత్ సింగ్ భవన్ జిల్లా కార్యాలయంలో నారాయణపేట జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు కులం మతం మత్తు డ్రగ్స్ కు అలవాటు చేసి వారి జీవితాలతో పాటు కుటుంబాలను కూడా నాశనం చేసే పరిస్థితి కొనసాగుతుందని అన్నారు. డ్రగ్స్ గంజాయి ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా లభిస్తుంది.పట్టణాలకే పరిమితమైన డ్రగ్స్ నేడు గ్రామాలకు కూడా లభించడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం చదువుకొని నిరుద్యోగులుగా ఉంటున్న యువకుల కోసం ప్రగతిశీల యువజన సంఘం అనేక ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు. నారాయణపేట జిల్లా ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా జనరల్ కౌన్సిల్ నిర్వహించబోతుందని ఈ జిల్లా జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధూ, సలీం, రాము, శ్రీకాంత్, మల్లేష్, పెద్దింటిమధు, శివ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో ఫారెన్సిక్ వైద్యుల పాత్ర ప్రధానం

## – విభాగాదధిపతి డాక్టర్ లక్ష్మణ్ రావు



వరంగల్, జూలై 12(వుదయం జిల్లా ప్రతినిధి) : నేర నిరోధం లోగాని, విచారణలో గాని ఫోరెన్సిక్ నిపుణులు సమాజానికి ఎంతో సహాయకారిగా ఉండి వారి సేవలను అందిస్తారని తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ జనరల్ సెక్రెటరీ మరియు కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ లక్ష్మణరావు అన్నారు.

కాకతీయ వైద్య కళా శాల ఎన్ఆర్ ఐ భవన్లో రెండు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు ముగింపు ఆదివారం సాయంత్రం జరిగింది. ముగింపు ఉపన్యాసం చేస్తూ డాక్టర్ లక్ష్మణ్ రావు... నేరం జరిగిన ప్రదేశం లో ఆధారాల సేకరణ, నేర సంబదీకుల భౌతిక ఆధారాల సేకరణ,

కోర్టుల్లో జరిగే విచారణ ప్రక్రియలో సహాయం అందించడం ద్వారా ఫోరెన్సిక్ వైద్యులు తమ సేవలను సమాజానికి అందిస్తారన్నారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో నేరాలను నిరోధించే ప్రక్రియలో కూడా ఈ నిపుణులు తమ సేవలను అందిస్తారని కొనియాడారు. రెండు రోజులపాటు జరిగిన చర్చ సమావేశాల ద్వారా నైపుణ్యాలను పెంచుకున్న వైద్యులు తమ సేవలను మరింతగా అందించాలని పిలుపునిచ్చారు. సదస్సుల్లో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఫోరెన్సిక్ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అభిజిత్ సుబేదా, ఉస్మానియా ఆస్పత్రి ఫోరెన్సిక్ వైద్యవిభాగాధిపతి డాక్టర్ శ్రీధరరాచారి, గాంధీ ఆస్పత్రి వైద్య విభాగాధిపతి డాక్టర్ కృపాసింగ్, మేజర్ డాక్టర్ నవీన్, కాకతీయ మెడికల్ కళాశాలతో సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఫోరెన్సిక్ డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం ఫోరెన్సిక్ డాక్టర్ల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# వెండి బంగారు వర్తక సంఘ కార్యవర్గ నూతన ప్రమాణ స్వీకారం..

## ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి జూలై 12 (వుదయం విలేఖరి) మెట్పల్లి వెండి బంగారు వర్తక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం విదీత్ రెడ్డి గార్డెన్ లో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు నూతన అధ్యక్షులుగా బెజ్జారపు నవీన్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా గాలిపెల్లి నాగరాజు కోశాధికారిగా ఇల్లందుల్ల ఉదయ్ సహాయ కార్యదర్శిగా తోగిటి నరేష్ లు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా తన వద్దకు వస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు స్వర్ణకార సంఘ సేవ భవనానికి నిధులు మంజూరు చేయాలని స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగరి మహేష్ జువ్వాడి నర్సింగరావు కు విన్నవించగా తప్పకుండా నిధులు మంజూరు చేస్తానని అన్నారు స్వర్ణకార కుటుంబాలకు ప్రభుత్వపరంగా వచ్చే పథకాలతో పాటు లబ్ది చేకూరేలా చూస్తానని స్వర్ణకారులలో స్వస్థలం నుండి ఇల్లు లేని వారు ఉంటే తప్పకుండా ఇళ్ల మంజూరు చేస్తామన్నారు అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బెజ్జారపు నవీన్ ప్రధాన కార్యదర్శి తిప్పర్తి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు గాలి పెల్లి నాగరాజు కోశాధికారి ఇల్లెందుల ఉదయ్ సహాయ కార్యదర్శి తోగిటి నరేష్ ఎన్నికల అధికారులు బెజ్జారపు మురళి ఏలేశ్వరం నాగభూషణం తోగిటి శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేయించారు వీరితోపాటు కార్యవర్గ సభ్యులు తిప్పవరం అశోక్ నాంపల్లి పవన్ ఇల్లెందుల నరేష్ తుమ్మనపల్లి మారుతీ లకు ధ్రువపత్రాలను అందజేశారు నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను జువ్వాడి నర్సింగరావు తో పాటు స్వర్ణకారులు బులియన్ అసోసియేషన్ అధ్యక్షులు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు

ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి నాంపల్లి మారుతి వంగల మహేందర్ బెజ్జారపు భూమేశ్వర్ గన్నారపు కిషన్ శ్రీధర్ కోటగిరి వెంకటస్వామి బెజ్జారపు శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దశరథం అల్లూరి మహేందర్రెడ్డి తిప్పిరెడ్డి అంజిరెడ్డి జెట్టి లక్ష్మణ్, మెట్పల్లి సిల్వర్ జువెలర్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు తోగిటి రమేష్ ప్రధాన కార్యదర్శి కోటగిరి తిరుమల ఉపాధ్యక్షులు బెజ్జారపు రఘునాథ్ స్వర్ణకార సంఘం కార్యదర్శి విద్యాసాగర్ రావు ఉపాధ్యక్షులు శ్రీపాద సతీష్ సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్ జగిత్యాల కోరుట్ల రాయికల్ ఖానాపూర్ బులియన్ అధ్యక్షులు మురళి బెజ్జారం శ్రీనివాస్ వెంకటాద్రి శ్రీనివాస్ స్థానిక స్వర్ణకార సంఘం వ్యాపార సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మెట్పల్లి వెండి బంగారు వర్తక సంఘం నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం

## ఏఎంసి చైర్మన్ నరకుడు వెంకటయ్య




వరంగల్ /వర్ధన్నపేట జులై 12(వుదయం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించినది. విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బిల్లులకు శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి" అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగామాటనిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క కి, అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ , స్థానిక ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు కిహృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు,తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 42% రిజర్వేషన్ కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన బూర్గుల సురేందర్రావు



కొండపాక జూలై 12(వుదయం ప్రతినిధి):బీసీలు రాజకీయంగా ఎదగాలన్నా,రాజకీయాల్లో సముచిత స్థానాలు పొందాలన్నా అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు పాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు. శనివారం రోజు వెలికట్ట క్రాస్ రోడ్డువద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయింపుతో బీసీలు రాజకీయ అభివృద్ధి చెందుతారని, కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయంతో మేలు పొందనున్న బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దివంగత కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మొదలుకుని ఇప్పటి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరకుఎప్పుడు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటూనే ఉందని తెలిపారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు బీసీ నినాదం ముసుగులో బీసీలకు అన్యాయం చేసాయన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించిన సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# పాఠశాలకు బీరువా అందజేత

జన్నారం, జూలై 12(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని తపాలాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు వజ్రమాల బీరువాను విరాళంగా అందజేశారు. ఆ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసిన వజ్రమాల బదిలీపై వెళున్నారు. పాఠశాలలో ఉన్న రికార్డులను భద్రపరిచేందుకు ఆమె బీరువాను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీధర్, పిఈటి షరీష్మ, తిరుపతి, చంద్రిక, రాజేందర్, గోపాల్, రామారావు, శ్రీనివాస్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకంపై శిక్షణ

-ఆసక్తి గల మహిళలు అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలి :ఎండి .రజాక్



భద్రాద్రి కొత్తగూడెం జూలై 12 (వుదయం ప్రతినిధి)సింగరేణి యాజమాన్యం మహిళలకు తేనెటీగల పెంపకం పై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర వారిచే ఉచిత శిక్షణ తో పాటుగా సంబంధిత పరికారాలను ఇచ్చి స్వయం ఉపాధి కల్పించేలా ప్రోత్సహిస్తుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం. షాలేం రాజు జీకేఓసి మరియు వీకేఓసి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలు అనగా కొత్తగూడెం 6,7,8,9 వార్డ్ లకు చెందిన నిర్వాసితులకు, పెనగడప, రామవరం, రుద్రంపూర్, ధన్బాద్, గరీబ్ పేట్, పెనుబల్లి,చుంచుపల్లి మండలం, రాంపూర్, తిప్పనపల్లి, అంబేద్కర్ నగర్, సీతంపేట్, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, వనమా నగర్ మరియు ప్రశాంతి నగర్ మహిళాలకు ఉచిత స్వయం ఉపాధిని కల్పించేందుకు తేనెటీగల పెంపకంలో శిక్షణతో పాటుగా సంబంధిత పరికరాలను కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఆసక్తి కలిగిన పై గ్రామాలలోని మహిళాలు తమ దరఖాస్తులను కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ నందు తేదీ. 16.07.2025 లోపు అందజేయాలని తెలిపారు. పై తెలిపిన గ్రామాలలోని ఆసక్తి గల మహిళాలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని స్వయం ఉపాధి లబ్ధి పొందాలని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు .

# హత్య కేసులో నిందితుల రిమాండ్

-వివరాలు వెల్లడించిన సీఐ రాంనరసింహ రెడ్డి



ధర్మపురి జులై12(వుదయం విలేకరి): ధర్మపురి మండలం దోనూర్ గ్రామంలో ఈ నెల 10 న జరిగిన గొల్లెన రవి హత్య కేసులో నిందితులు గొల్లెన నాగరాజు,గొల్లెన అమ్మక్క, గొల్లేన బక్కయ్య లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు ధర్మపురి సీఐ రాం నర్సింహా రెడ్డి తెలిపారు. సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గొల్లేన రవి,గొల్లేన నాగరాజు కుటుంబాలు గత కొన్ని సంవత్సరాలు నుండి పక్క పక్కన నివసిస్తున్నాయి. గత ఐదేళ్లుగా ఈ రెండు కుటుంబాల మధ్య ఇంటి స్థలం గెట్టు విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈమధ్య మృతుడు రవి కొత్త ఇంటి నిర్మాణం చేపట్టి,పిల్లర్లు కూడా వేశాడు. అయితే నాగరాజు,రవి చేపడుతున్న ఇల్లు నిర్మాణం తప్పుగా కడుతున్నారని ఖని బండను వదిలిపెట్టి కట్టాలని రెండు మూడుసార్లు హెచ్చరించగా, రవి చెప్పిన వినకుండా ఇంటి నిర్మాణం కొనసాగిస్తున్నాడని ఈనెల 10 న రాత్రి రవి, అతని భార్య లక్ష్మి, అతని కొడుకు విష్ణు లు ఇంటి నిర్మాణం గురించి మాట్లాడుతుండగా ఇంటి పక్కనే ఉన్న నాగరాజు,అతని తల్లి అమ్మక్క,తండ్రి బక్కయ్య మాటలు విని ఎలాగైనా రవిని చంపితేనే కానీ ఈ సమస్యకి పరిష్కారం దొరకదు అని గొల్లెన రవిని చంపాలని తన ఇంట్లో నుంచి కత్తి తీస్కొని కోపంతో రవి ఇంటికి వెళ్లి మధ్యలో కల్పించుకొని ఇంటి సరిహద్దు గొడవ ఉండగా మీరు ఎట్లా ఇంటి సరిహద్దు పక్క నుంచి పిల్లర్ గుంతలు తవ్వినారు అని వారితో గొడవపడి దాడికి దిగి తనతో తెచ్చుకున్న కత్తితో గొల్లెన రవిని కడుపులో పొడిచాడు. దాడిని ఆపేందుకు వెళ్లిన రవి కొడుకు విష్ణు చేతికి గాయాలయ్యాయి. చికిత్స కోసం రవిని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయడని వైద్యులు నిర్ధారించారు .దర్యాప్తులో భాగంగా శనివారం నిందితులు నాగరాజు,అమ్మక్క, బక్కయ్యలను అదుపులోకి తీసుకొని వారి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనపరచుకొని నిందితులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్సై ఉదయ్ కుమార్,ఎస్సై2 రవికుమార్, పోలీస్ సిబ్బంది పులి రవి ,రామస్వామి, రమేష్, రమేష్ నాయక్,రణధీర్, ఆరిఫ్,వెంకట య్య ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల లో కిచెన్ నిర్మాణానికి 2.5 లక్షల నిధుల మంజూరు.

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ.
-ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి టెంకాయ కొట్టి పనులు ప్రారంభం.
-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం రాఘవపేట ప్రభుత్వ పాఠశాల లో కిచెన్ నిర్మాణం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా 2.5 లక్షల నిధులు మంజూరు కు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం అదే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి టెంకాయ కొట్టి భూమి పూజ చేపట్టారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాల కిచెన్ నిర్మాణం కోసం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా 2.5 రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు అలాగే ఇందిరమ్మ ఇండ్ల ప్రొజెడి పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నరసింహారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు


# సామూహిక గోరింటాకు సంబరాలు



కుకునూర్ పల్లి జూలై 12 (వుదయం ప్రతినిధి) కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఆషాడ మాసం పురస్కరించుకొని ఈరోజు ఆర్యవైశ్య మహిళా విభాగం మరియు ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ కుకునూరుపల్లి మండల ఆర్యవైశ్య మండల గ్రామ ఆధ్వర్యంలో ఉమామహేశ్వర స్వామి దేవాలయంలోని ఆర్యవైశ్య కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు శాఖంబరి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు అదేవిధంగా సామూహిక పారాయణము సామూహిక గోరింటాకు సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించినారు ఆషాడ మాసంలో అమ్మవారు అందర్నీ చల్లగా చూడాలని సంకల్పంతో అమ్మవారికి ప్రకృతిలో పండే అన్ని రకాల కూరగాయలతో నానా విధ కూరగాయలతో శాఖాంబరి అలంకరణ ఘనంగా నిర్వహించినారు అమ్మవారు అందర్నీ చల్లగా చూసి వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండే విధంగా చల్లగా చూడాలని స్త్రీలకు ఆషాడమాసంలో ప్రత్యేకమైన అలంకరణగా గోరింటాకు పెట్టుకోవాలని శాస్త్ర లో ఉన్నది అదే శాస్త్రానుసారం మహిళలు సామూహిక గోరింటాకు సంబరాలు నిర్వహించినారు ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా విభాగం మరియు ఆర్యవైశ్య సంఘం కుకునూరుపల్లి ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కాసం నవీన్ గారు మరియు కుకునూరుపల్లి మండల ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు స్రవంతి వారి పి ఎస్ టి లుకుకునూరుపల్లి గ్రామ ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు రమ్య వారి పీఎస్టీలు కుకునూరుపల్లి గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం వారి పీఎస్టీలు ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ అధ్యక్షులు ఉప్పలరాజు పిఆర్వో నంగునూరు రఘువీరు పాల్గొన్నారు

# బొజ్జ నారాయణ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు.

-బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.



నర్సంపేట జూలై 12 (వుదయం ప్రతినిధి) నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో కాకతీయ యూనివర్సిటీ ఎస్సై బొజ్జ రవీందర్ తండ్రి బొజ్జ నారాయణ (రిటైర్డ్ ఏ ఎస్ ఐ)దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొమ్మగాని యాదగిరి గౌడ్ తో పాల్గొని నారాయణ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మరియు గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, బీసీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు నాసు సుధాకర్ ముదిరాజ్, మేరుగు బాబు యాదవ్, అర్శ సదానందం తుపాకుల రవి ముదిరాజ్, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, మారపాక రమేష్ ముదిరాజ్ లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న



చెన్నారావుపేట జూన్26(వుదయం ప్రతినిధి): రైతాంగ ఉద్యమాలు నర్సంపేట ఎమ్మెల్యే 25 సంవత్సరాలు ఏకధాటిగా పాలించిన ఏకైక కమ్యూనిస్టు నాయకుడు ఓంకార్ పాత్ర అనే అంశంపై జరుగుతున్న రాష్ట్ర సదస్సు ప్రారంభ కార్యక్రమానికి ముందు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చిన్ననాటి నుండే ఓంకార్ స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమంలో చేరి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జిల్లా నుండి రాష్ట్ర స్థాయి వరకు ఆయనతో అడుగులు వేస్తూ కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక ఆయుధంలా తన నోటి నుండి జాలువారే పాటలను సైతం ప్రజలకు అంకితం చేసినందుకు ఆనాడు నాకు ఓంకార్ రాష్ట్ర ఐక్య ప్రజానాట్యమండలి కళాకారుడిగా గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు తనకు జోహార్లు అర్పిస్తూనాన్నని, అప్పుడే కాదు ఇప్పుడు కూడా ఓంకార్ తన పాటల్లో తన మాటల్లో ప్రజల హృదయాల్లో ఎప్పుడు చిరస్మరణీయంగా ఉంటాడని ఆశించడం జరుగుతుందన్నారు .కమ్యూనిస్టు ఉద్యమంలో ఓంకార్ ఒక ఆయుధం లాంటివాడని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడే ఏ ముఖ్యమంత్రి అయిన ఓంకార్ మాట్లాడితే తిరుగు చెప్పని ఏకైక నాయకుడు అసెంబ్లీ టైగర్ గా పేరొందిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. కన్నం వెంకన్న దళిత కుటుంబంలో పుట్టిన ఆయన ఆశయాలు ఎప్పుడు నిరుపేదలవైపై చూపుతూ తనదైన శైలిలో పాడిన పాటలు ఓంకార్ ఎంతో వినయంగా వినేవాడని ఆయున అభిప్రాయపడ్డాడు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎఫ్ నాయకులు ములుగు భూపాల్ పల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లా కమ్యూనిస్టు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వంటగది నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలి"లి




పెద్దపల్లి జిల్లా: జులై, 12 (వుదయం ప్రతినిధి) కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వంటగది నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య వినతిపత్రం అందజేశారు. శనివారం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండు తరగతి గదుల నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శంకుస్థాపన చేశారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండు తరగతి గదుల నిర్మాణానికి ఇటీవల రూ.20 లక్షలు మంజూరైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాఠశాల భవనాలను త్వరగా పూర్తి చేసి, అందులో తరగతులు నిర్వహించే నిమిత్తం ఆయన ఈ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య పిల్లల సౌకర్యార్థం పాఠశాలలో వంటగది నిర్మాణం, ఒక తరగతి గదితో పాటు మూత్రశాలలు, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేయించాలని, ఆయా ప్రాంతాల్లో టైల్స్ వేయించాలని, ప్రహరి గోడ ఎత్తు పెంచుటకు, పాఠశాల పక్కనే 150 మీటర్ల మురుగు కాలువ(సైడ్ డ్రైయిన్) నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇవే అంశాలపై గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు కూడా ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో పిల్లలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ పాఠశాలకు అవసరమైన అన్ని పనులు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ముష్కే మధుకర్, కూస సతీష్, తిరుపతి, రామన్న, ఎంఈఓ సిరిమల్ల మహేష్, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఇతర నాయకులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులకే ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరిగినది: సూరం శెట్టి కిషోర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



మధిర, జూలై 12 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మంపాడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ని కలిసి మమ్ములను ఎవరు డబ్బులు అడగలేదని మేము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని అర్హులమైన మాకు ఇళ్ల కేటాయింపులు జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ఖమ్మంపాడు గ్రామంలో అర్హులైన నిరుపేదలకే పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించడం జరిగిందని అందుకు ఇక్కడికి వచ్చినమహిళలే నిదర్శనం అని అన్నారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు తమ మనుగడ కాపాడుకోవడం కోసం తమ ఉనికి ఎక్కడ కోల్పోతాము అనిభయపడి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, పేదలకు ఇస్తున్న ఇళ్ళను చూసి ఓర్వలేక వాటిని అడ్డుకోవడం కోసం, వాళ్ల పబ్లిసిటీ కోసం ఆడుతున్న నాటకం అని అన్నారు. నిన్న దేందుకూరు గ్రామంలో మహిళకు అన్యాయం జరిగిందని ఇంటి స్థలం కూడా లేని మహిళను తీసుకొని వచ్చి తహసిల్దార్ కార్యాలయం ముందు కూర్చోబెట్టారని అన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా పేద ప్రజలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా ఉన్నప్పుడు సిపిఎం పార్టీ నాయకులు ఎందుకు ప్రశ్నించలేదని అన్నారు. గ్రామాల్లో పది సంవత్సరాల నుంచి ఇళ్ళు లేకపోవడం వలన చాలా గ్రామంలో 100 వరకు ఇళ్ల అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని 3500 ఇళ్లు మధిర నియోజకవర్గంలో కేటాయిస్తే స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నియోజకవర్గంలోని గ్రామాల్లో మూడు దఫాలుగా ప్రభుత్వ అధికారులతో సర్వే చేయించి స్పెషలాఫీసర్ల ను పంపి ఎంక్వైరీ చేసి మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్ళు కేటాయిస్తే, ఎలాంటి అవకతవకలు లేకపోయినా పబ్లిసిటీ కోసం, తమ ఉనికి కాపాడుకోవడం కోసం, ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నటువంటి దుర్మార్గపు చర్యలను మేము కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇల్లు కేటాయించారని మాట్లాడటం సబబు కాదు అన్నారు, గ్రామాల్లో పార్టీలకతీతంగా అన్ని పార్టీల వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని అన్నారు, ఇందులో అధికారం పార్టీ నాయకుల ప్రమేయం లేదు అని పేద ప్రజలకు ఏ గ్రామంలో ఏ పార్టీవారికీ ఎన్ని ఇల్లు కేటాయించింది చెప్పటానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. నిరుపేద ప్రజలకు కేటాయించిన ఇళ్ళు అడ్డుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. మువ్వా వెంకయ్యబాబు సుదీర్ఘకాలంగా భట్టి విక్రమార్క దగ్గర కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఉన్న వ్యక్తి. వెంకయ్య బాబు గురించి మండలంలో తెలియని వ్యక్తులు లేరు వెంకయ్య బాబు డబ్బులు తీసుకున్నారు అంటే ఎవరు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు. వ్యక్తిగత ద్వేషాలు కారణాలతో మీ స్వార్థం కోసం పేద ప్రజల ఇళ్ళను అడ్డుకోవాలని చూస్తే ప్రజలే మీకు తగిన గుణపాఠం నేర్పుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మువ్వా వెంకయ్య బాబు, నిడమనూరు వంశీకృష్ణ ఖమ్మంపాడు గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.





# బిజినెస్



## దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీకి రూ.1,345 కోట్లతో ప్రత్యేక నిధి



దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల ఉత్పత్తికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం ముందుకు వచ్చే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు రూ.1,345 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామి ఈ విషయం ప్రకటించారు. రాష్ట్రాలతో చర్చించిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పెడతామని ఆయన చెప్పారు. అయితే రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీకి రెండు కంపెనీలను మాత్రమే ఎంపిక చేయనున్నట్టు కుమార స్వామి తెలిపారు. రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తి, వాటిని శుద్ధి చేయడం, శుద్ధి చేసిన ఖనిజాల నుంచి తుది ఉత్పత్తులైన రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీ వరకు అన్ని దశల్లోనూ కంపెనీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటికే వినియోగించి పారేసిన రేర్ ఎర్త్ మాగ్నెట్లను కరిగించి ఆ భస్మంతో మాగ్నెట్లను తయారు చేసేలా కంపెనీలను ప్రోత్సహించడం తమ లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది. ఆటోమొబైల్, కంప్యూటర్ చిప్స్, విండ్ టర్బైన్స్‌లో రేర్ ఎర్త్ మాగ్నెట్లు కీలకం. ప్రస్తుతం ఈ మాగ్నెట్ల ఉత్పత్తిలో చైనాదే హవా. ప్రపంచ ఉత్పత్తిలో 90 శాతం చైనాలోనే కేంద్రీకృతమైంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి చైనా మన దేశానికి వీటి ఎగుమతులను నిలిపివేసింది. దీంతో దేశీయ ఆటోమొబైల్ కంపెనీలు ముఖ్యంగా విద్యుత్ వాహనాల కంపెనీలు వీటి సరఫరా కోసం అరిచి గగ్గోలు పెడుతున్నాయి. అయినా చైనా నుంచి ఉలుకూ పలుకు లేదు. ప్రత్యామ్నాయాలు చూద్దామన్నా పెద్దగా ఫలించడం లేదు. దీంతో సొంత కాళ్లపై నిలబడడం తప్ప వేరే మార్గం లేదని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. అందులో భాగంగానే దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల ఉత్పత్తికి ముందుకు వచ్చే కంపెనీలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. సరుకుల రవాణ రంగంలో విద్యుత్ బ్యాటరీలతో పనిచేసే ట్రక్కులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద రూ.500 కోట్లతో ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ పథకం కింద ఒక్కో ఎలక్ట్రిక్ ట్రక్కు కొనుగోలుపై రూ.9.6 లక్షల వరకు ప్రత్యేక డిస్కౌంట్ లభిస్తుందని కుమార స్వామి ప్రకటించారు. అయితే ఈ డిస్కౌంట్‌ను ట్రక్కు కొనుగోలుదారునికి కాకుండా వాటిని తయారు చేసే కంపెనీలకు ఇస్తామన్నారు.

## ఈ రైతులకు షాకివ్వనున్న కేంద్రం.. ఇక వీరికి పీఎం కిసాన్ స్కీమ్ రాదు



మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహారిని సందర్శించవచ్చు. అదే రోజున ఆయన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడతను విడుదల చేసే అవకాశం ఉంది.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ( పిఎం కిసాన్ సమ్మాన్ నిధి) లబ్ధిదారులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది అతి త్వరలో రైతుల ఖాతాలకు బదిలీ అవుతుంది. కానీ ఈ విడత డబ్బును పొందడానికి, రైతులు కొన్ని ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద, అర్హత కలిగిన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000 సహాయం అందుతుంది. ఈ మొత్తాన్ని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మూడు సమాన వాయిదాలలో నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు చేరుతుంది. ప్రభుత్వం సోషల్ మీడియాలో 'రైతుల భవిష్యత్తు సురక్షితంగా ఉంది. భారతదేశ వ్యవసాయం సంపన్నంగా ఉంది. ప్రధానమంత్రి కిసాన్ 20వ విడతను పొందడానికి ఈరోజే కొన్ని ముఖ్యమైన పనులను పూర్తి చేయండి' అని పేర్కొంది. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి పిఎం కిసాన్ పోర్టల్ లేదా సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఎలక్ట్రానిక్ కెవైసి చేయించుకోవడం అవసరం. ఆధార్‌ను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయండి: మీ ఆధార్ నంబర్‌ను మీ యాక్టివ్ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయాలి. అది లింక్ చేయకపోతే, డబ్బు బదిలీ కాదు. బ్యాంక్ ఖాతా వివరాలను తనిఖీ చేయండి: బ్యాంక్ ఖాతా నంబర్, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ వంటి వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయండి. తప్పుడు సమాచారం లావాదేవీ విఫలం కావడానికి కారణం కావచ్చు. భూమి రికార్డులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించండి: మీ భూమి రికార్డులలో ఏదైనా లోపం ఉంటే లేదా పత్రాలు అసంపూర్ణంగా ఉంటే, వెంటనే స్థానిక అధికారులను సంప్రదించి సరిదిద్దుకోండి, లేకుంటే అర్హత రద్దు కావచ్చు. లబ్ధిదారుని స్థితిని తనిఖీ చేయండి: www.pmkisan.gov.in ని సందర్శించడం ద్వారా మీరు మీ అర్హత స్థితి, మునుపటి వాయిదాల గురించి సమాచారం, దరఖాస్తు స్థితిని తనిఖీ చేయవచ్చు. మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి: మీ మొబైల్ నంబర్ పాతదైతే మీకు ఓటిపి, ఇతర హెచ్చరికలు రావు. అందుకే మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి. మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహారిని సందర్శించవచ్చు.

## డీమార్ట్‌లో తెగ షాపింగ్ చేస్తున్నారా?




డీ మార్ట్‌లో డిస్కౌంట్లు ఎక్కువగా ఉన్నాయని తెగ షాపింగ్ చేస్తున్నారా.? అయితే కొంచెం ఆగండి. ఈ వార్త చదివేయండి. ఈ ఒక్క పని చేస్తే.. డిస్కౌంట్లు కంటే ఎక్కువగా డబ్బు ఆదా చేయవచ్చు. డీమార్ట్.. బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువులు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1o1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే.. ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి. డీమార్ట్‌లో ఆఫర్లు ఉన్నాయ్ కదా అని.. ఎగబడి కొనే బదులు.. డీమార్ట్ షేర్స్‌ను మీరు కొంటే.. డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. అదెలా అని అనుకుంటున్నారా.. ప్రస్తుతం డీమార్ట్(అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్) షేర్ రూ. 4070.20గా ఉంది. గత వారం రోజుల్లో అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితలు కారణంగా ఈ షేర్ ధర డ్రాప్ అవుతోంది. సుమారు రూ. 213.90 మేరకు తగ్గింది. మీరు ఈ షేర్‌లో ఇన్వెస్ట్ చేస్తే.. కేవలం ఆరు నెలలలోనే డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. ప్రస్తుతం షేర్ వాల్యూ డౌన్‌సైడ్ ఉన్నప్పటికీ.. కచ్చితంగా వచ్చే ఆరు నెలలలో ఇది మళ్లీ పెద్ద బుల్ రన్ ఇవ్వడం ఖాయం. అలాగే క్యూ1 ఫలితాలు వచ్చాక.. షేర్ కచ్చితంగా దూసుకుపోతుందని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఈ షేర్ 52 వీక్ హై నుంచి ప్రస్తుతం డౌన్ ట్రెండ్‌లో ట్రేడ్ అవుతోంది. కానీ మరో ఆరు నెలల్లోనే సరికొత్త 52 వీక్ హై టచ్ అవ్వడం ఖాయం అని చెబుతున్నారు. డీమార్ట్ గత 52 వీక్ హై 5484.85గా ఉంది.




## ఆన్‌లైన్‌లో ఓటర్ ఐడీ కార్డును ఎలా డౌన్‌లోడ్ చేయాలి?

ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు ఇ-ఇపిఐసి (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంకా డౌన్‌లోడ్ చేసుకోలేదా? ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, డౌన్‌లోడ్ చేసుకోవడం ఒకటే ప్రక్రియ. దీని కోసం మీరు సైబర్ కేఫ్‌కి, మీ సేవా, ఆన్‌లైన్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఓటరు కార్డు లేకపోవడంతో చాలాసార్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మీకు ఓటర్ ఐడి లేకపోతే మీరు మీ ఓటు వేయలేరు. కానీ ఇప్పుడు మీరు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు ఇ-ఇపిఐసి (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి ప్రక్రియను తెలుసుకోండి. ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయడమే కాకుండా, మీరు డిజిలాకర్‌లో మీ ఓటర్ ఐడిని కూడా అప్‌లోడ్ చేయవచ్చు. ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవడానికి ముందుగా భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ voterportal.eci.gov.in, https://old.eci.gov.in/e-epic కి వెళ్లండి . దీని కోసం ఖచ్చితంగా ఎన్‌విఎస్‌పి పోర్టల్‌లో ఖాతాను సృష్టించండి. ఇక్కడ అవసరమైన వివరాలను పూరించడం ద్వారా మీరు లాగిన్ చేయవచ్చు. ఇప్పుడు మీ ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డ్ నంబర్‌ను నమోదు చేయండి. ఇది కాకుండా ఫారమ్ రిఫరెన్స్ నంబర్‌ను నమోదు చేసి, రాష్ట్రాన్ని ఎంచుకోండి.

## భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు.. ఫీచర్స్ మామూలుగా లేవుగా..



ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ వివిఎఫ్ (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. విఎల్‌ఎఫ్ మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో విఎల్‌ఎఫ్ టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్-బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి. భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా విఎల్‌ఎఫ్ భారతదేశానికి తీసుకువస్తోంది. విఎల్‌ఎఫ్ మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాండ్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై-పెర్ఫార్మెన్స్ స్ట్రీట్‌ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్‌లు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చబుల్ ఎబిఎస్ వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5-అంగుళాల విఎల్‌ఎఫ్ డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది లిక్విడ్-కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు.

## 8 బీమా కంపెనీలకు ఐఆర్‌డీఏఐ ఝలక్




ఆరోగ్య బీమా పాలసీల సెటిల్‌మెంట్స్ లోపాలపై బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ఎనిమిది బీమా కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ కంపెనీలన్నీ క్లెయిమ్స్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి గత ఏడాది మే నెలలో తాము జారీ చేసిన 'హెల్త్ ఇన్సూరెన్స్ మాస్టర్ సర్క్యులర్' నిబంధనలు తుంగలో తొక్కాయని పేర్కొంది. ప్రైవేట్ రంగంలోని నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, మణిపాల్‌సిగ్మా హెల్త్ ఇన్సూరెన్స్, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ లొంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో పాటు ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీకి కూడా ఈ నోటీసులు అందాయి. వచ్చే వారం చర్చ: ఈ నోటీసులకు ఇప్పటి వరకు ఐసీఐసీఐ లొంబార్డ్, న్యూ ఇండియా అష్యూరెన్స్ మాత్రమే సమాధానం ఇచ్చాయి. మిగతా కంపెనీలు ఇంకా సమాధానం ఇవ్వాల్సి ఉంది. వచ్చే వారం జరిగే ఐఆర్‌డీఏఐ బోర్డు సమావేశంలో ఈ అంశం చర్చకు రానుంది. బీమా కంపెనీలు ఇచ్చిన సమాధానాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారు. జరిమానాలు లేదా పాలసీదారులకు వడ్డీతో సహా క్లెయిమ్స్ రిఫండ్ చేయమని ఆదేశించే అవకాశం ఉందని భావిస్తున్నారు

# జాతీయం – అంతర్జాతీయం



## ఢిల్లీలో కూలిన మరో బహుళ అంతస్తుల భవనం

దేశ రాజధాని ఢిల్లీలో మరో బహుళ అంతస్తుల భవనం కూలిపోయింది. ఇవాళ ఉదయం నార్త్ ఈస్ట్ ఢిల్లీలోని జనతా మజ్దూర్ కాలనీలో నాలుగు అంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అందులో నివాసం ఉండే వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీమ్ ఇప్పటి వరకు నలుగురిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అనంతరం తీవ్ర గాయాలైన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అసలు బిల్డింగ్ కూలిన సమయంలో అందులో ఎంతమంది ఉన్నారు.. ప్రాణనష్టంపై మరింత సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. ఏప్రిల్ 19న ఢిల్లీ లోని ముస్తాఫాబాద్ ఓ నివాస భవనం కూప్పకూలి..ఒకే కుటుంబానికి చెందిన 11మంది శిథిలాల కిందపడి మృతి చెందారు. 11 మందికి తీవ్రగాయాలైన విషయం తెలిసిందే. ఆ ప్రమాద సమయంలో మొత్తంలో ఇంట్లో మొత్తం 22మంది ఉన్నారు.

## బీహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బీజేపీ ప్లాన్



భువనేశ్వర్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిప్పుల చెరిగారు. మహారాష్ట్రలో చేసినట్లుగానే త్వరలో జరిగే బిహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బీజేపీ యత్నిస్తోందని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్ పార్టీలు ఈ చర్యను అడ్డుకుంటాయని చెప్పారు. ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరిగిన సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఎన్నికల సంఘం తమ విధులను నిర్వర్తించడం లేదని, బీజేపీకి ప్రయోజనాలు చేకూర్చేందుకు పని చేస్తుందని విమర్శించారు."కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఐదుగురు పెట్టుబడిదారుల కోసం పనిచేస్తుంది. దేశంలోని నిరుపేద ప్రజల కోసం పనిచేయట్లేదు. జల్, జమీన్, జంగల్ (నీరు, భూమి, అడవి) ఎప్పటికీ గిరిజనులకు సొంతం. అటవీ హక్కు పట్టాలను గిరిజనులకు ఒడిశా ప్రభుత్వం ఇవ్వడం లేదు. పెసా, ట్రైబల్ బిల్లులను గిరిజనుల కోసం కాంగ్రెస్ తీసుకువచ్చింది. వాటిని అమలు చేసి గిరిజనుల భూమి వారికే దక్కేలా చేస్తాం. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం, గత పాలకులైన బీజేడీ వారిలాగే ఒడిశాను దోచుకుంటుంది." అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## వర్సిటీ ఉత్సవంలో విద్యార్థుల అర్ధనగ్న ప్రదర్శన

గోవా యూనివర్సిటీలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో మగవిద్యార్థులు కేవలం లోదుస్తులు ధరించి ఊరేగడంపై గోవా మానవ హక్కుల కమిషన్ వైస్ ఛాన్సిలర్ కు నోటీసులు జారీ చేసింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. గురువారం కమిషన్ వైస్ – చాన్సలర్ హరిలాల్ బి మీనన్ కు నోటీసు జారీ చేసింది.జూలై 23 లోగా తమ ముందు హాజరై సమాధానం సమర్పించాలని కోరింది. ఫిబ్రవరిలో జరిగిన ఫ్రోలిక్ అనే ఇంటర్– డిపార్ట్ మెంటన్ ఫెస్టివల్ సందర్భంగా ఈ ఘటన జరిగిందని యూనివర్సిటీకి చెందిన సీనియర్ అధికారి తెలిపారు. థర్డ్ డిగ్రీ అనే అంశం సందర్భంగా జ్యూరీ పాల్గొనేవారిని లో దుస్తులవరకూ విప్పివేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ వారం ఓ దినపత్రికలో వచ్చిన రిపోర్ట్ ను హక్కుల కమిషన్ సూమోటోగా విచారణకు స్వీకరించింది. ఇది విద్యార్థుల మానవహక్కుల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని కమిషన్ అభిప్రాయ పడింది. ఈ సంఘటననుఎన్ఎస్ యుఐ నాయకుడు నౌషాద్ చౌదరి ఖండించారు. ఈ ఉత్సవానికి మహిళా విద్యార్థులు కూడా హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఆ సమయంలో విద్యార్థులను బయటకు వెళ్లడానికి అనుమతించలేదని, దీంతో పురుష విద్యార్థులు మహిళా విద్యార్థినులు ఇబ్బంది పడ్డారని ఆయన తెలిపారు. ఎన్ యుఎస్ఐ ఈ ఘటనపై నిరసనలు ప్లాన్ చేస్తోంది.

## ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది నక్సల్స్ లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్‌లో 22 మంది నక్సలైట్లు ఉన్నతాధికారుల ఎదుట లొంగిపొయ్యారు. వీరిపై కలిపి సంయుక్తంగా రూ 37 లక్షల పారితోషికం ప్రకటితం అయి ఉంది. నక్సల్స్ సరెండర్ విషయాన్ని సీనియర్ పోలీసు అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. కుతుల్, నెల్నార్, ఇంద్రావతి ప్రాంత కేడర్‌లు ఇప్పుడు లొంగుబాట పట్టారు. నారాయణపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో వీరు సీనియర్ పోలీసులు, బిఎస్ఎఫ్, ఐటిబిపి అధికారుల ఎదుట లొంగిపోయినట్లు తెలిపారు. తాము నక్సలిజం సిద్ధాంతాలతో విసిగిపోయ్యామని , అంతర్గత తగాదాలు ఎక్కువ అయ్యాయని వీరు పోలీసు , ఇతర అధికారులకు తెలియచేసుకున్నారు. వీరంతా ఇప్పుడు జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని జిల్లా ఎస్‌పి రాబిన్సన్ గురియా తెలిపారు. జిల్లాలోని మాడ్ ప్రాంతలో చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల వీరు ఆకర్షితులు అయ్యారని, వీటిలో తమ వంతు పాత్ర పోషించేందుకు సిద్ధపడ్డారని, ఇది నక్సల్స్ సరెండర్ ప్రక్రియలో కీలక పరిణామం అని , దీనిని తాము స్వాగతిస్తున్నామని ఎస్‌పి చెప్పారు.

## ప్రేమజంటపై ఒడిశాలో అమానుషం..

పెళ్లి చేసుకోవడమే వారు చేసిన తప్పు. యువ జంట వివాహం స్థానిక ఆచారాలకు విరుద్ధం అని పాశవికంగా దాడి చేశారు. వీరి కలయిక సమాజంలో నిషిద్ధం అంటూ ఘోరమైన శిక్షలు వేశారు. అవమానించారు. ఆధునిక యుగంలోకూడా ఇలాంటి ఘటనలు కలవరం చేపుతున్నాయి. ఒడిశాలోని రాయగడ్ జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. అది ఒడిశాలోని రాయగడ జిల్లాలోని కంజామఝిరా గ్రామం.. ఈ గ్రామంలో ఓ యువ జంట స్థానిక ఆచారాలకు విరుద్ధంగా వివాహం చేసుకున్నారని దారుణమైన శిక్షను ఎదుర్కొన్నారు. స్వయాన అత్తకొడుకున్న పెళ్లాడిన యువతికి ఘోర అవమానం, దారుణమైన శిక్ష. అక్కడి సాంప్రదాయ నమ్మకాల ప్రకారం.. వారిది దగ్గర సంబంధంగా భావిస్తారు.

## కెనడాపై 35 శాతం టారిఫ్‌లు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోమారు సుంకాల దాడిని ప్రారంభించారు. వచ్చే నెలలో కెనడా నుంచి వచ్చే దిగుమతులపై 35 శాతం సుంకం విధిస్తామని, ఇతర పలు వాణిజ్య భాగస్వాములపై 15 శాతం లేదా 20 శాతం టారిఫ్‌లను విధించాలని యోచిస్తున్నామని ట్రంప్ తన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్‌లో ఓ లేఖలో పేర్కొన్నారు. కొత్త రేటు ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుందని కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీకి స్పష్టం చేశారు. దీనిపై కెనడా ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తే ఈ రేటు మరింత పెరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు. టారిఫ్‌లపై యూఎస్‌తో చర్చించడం ద్వారా తమ కార్మికులు, వ్యాపారులను కాపాడుకునే ప్రయత్నం చేస్తామని మార్క్ కార్నీ తెలిపారు. ఇప్పటి వరకు కెనడా ఉత్పత్తులపై యుఎస్ 25 శాతం సుంకాలను అమలు చేస్తోంది. దీన్ని మరో 10 శాతం పెంచి 35 శాతానికి చేర్చనుంది. అయితే.. అమెరికా, మెక్సికో, కెనడా ఒప్పందంలో కొన్ని కవర్ చేయబడిన వస్తువులకు మినహాయింపు కొనసాగుతుందని భావిస్తున్నారు. ఇంధనం, ఎరువులపై 10 శాతం సుంకాలను యధాతథంగా కొనసాగించనుందని భావిస్తున్నారు. అయితే ఈ విషయాలపై ట్రంప్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ఒక అడ్మినిస్ట్రేషన్ అధికారి తెలిపారు. కెనడా నుంచి వస్తోన్న ఫెంటానిల్‌పై ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. అధిక దిగుమతుల వల్ల అమెరికా వాణిజ్య లోటు పెరుగుతుందని.. ఇది తమ ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రతకు ముప్పుగా ఉందని పేర్కొన్నారు. 2024లో యూఎస్ సెన్సస్ బ్యూరో డేటా ప్రకారం.. కెనడా నుంచి 413 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను అమెరికాకు దిగుమతి చేసుకుంది. అమెరికా నుంచి కెనడా 349 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది.కెనడా ఫెంటానిల్ సరఫరాను ఆపివేస్తే తాము ఈ లేఖను సర్దుబాటు చేసే యోచన ఉందని ట్రంప్ పేర్కొన్నారు. "కెనడా ఉత్తర అమెరికాలో ఫెంటానిల్ బెడదను ఆపడానికి కీలకమైన పురోగతి సాధించింది. రెండు దేశాలలోని ప్రజలను రక్షించడానికి, సమాజాలను కాపాడడానికి యునైటెడ్ స్టేట్స్‌తో కలిసి పనిచేయడానికి మేము కట్టుబడి ఉన్నాము," అని కార్నీ మంగళవారం రాత్రి తన ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

## భారీగా పెరిగిన నిత్యావసర ధరలు.. ఆహార పదార్థాలు కొనేందుకు బంగారం అమ్మేశాడు!

ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులతో గాజాలో పరిస్థితి దారుణంగా తయారైంది. ఆహారం, ఇంధనం, ఔషధాల కొరత తీవ్రంగా ఉందని, ధరలు కూడా భారీగా పెరిగాయని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. యుద్ధం కారణంగా అక్కడి బ్యాంకులు, ఏటీఎంలు కూడా పని చేయడం లేదు. దీంతో నిత్యావసర వస్తువుల కోసం అక్కడి ప్రజలు అధిక కమీషన్ తీసుకునే దళారులను ఆశ్రయించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బంగారాన్ని కూడా విక్రయించి నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసిన వారు కూడా ఉన్నారు.

గాజా వాసులు చాలా లావాదేవీలకు ఇజ్రాయెల్ కరెన్సీ షెకెల్‌ను వినియోగిస్తారు. కానీ టెల్ అవివ్ దీనిని నిలిపివేయడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. గాజాలోని సంపన్న వర్గాలు బ్యాంకుల నుండి తమ డబ్బును విడిపించుకొని దేశం వదిలి వెళ్లిపోయారు. ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితుల్లో మధ్యవర్తులు షెకెల్స్‌ను డాలర్లలోకి మార్చేందుకు 40 శాతం కమీషన్ తీసుకుంటున్నారు. కూరగాయలు, ఆహారం, నీరు, ఔషధాలు.. ఇలా ఏం కొనుగోలు చేయాలన్నా నగదు లేక, ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని షాహిద్ అజ్జూర్ అనే మెడికల్ షాపు యజమాని వాపోయారు. ఆహార పదార్థాల కొనుగోలు కోసం తన వద్ద ఉన్న బంగారాన్ని కూడా విక్రయించానని చెప్పాడు. గతంలో రెండు రోజులకు నాలుగు డాలర్లు ఖర్చు అయ్యేదని, ఇప్పుడు అది 12 డాలర్లకు పెరిగిందని మరో స్థానికుడు వాపోయాడు.

యుద్ధానికి ముందు కిలో 2 డాలర్లుగా ఉన్న చక్కెర ధర ఇప్పుడు 80 నుండి 100 డాలర్లకు పెరిగిందని చెప్పాడు. పెట్రోల్ లీటర్ ధర 25 డాలర్లుగా ఉందని వాపోయాడు

## ఇరాన్‌కి వెళ్లొద్దు.. అమెరికన్లకు ట్రంప్ హెచ్చరిక

ఇరాన్‌కి వెళ్లొద్దని అమెరికన్లను అమెరికా హెచ్చరిస్తోంది. ఇరాన్‌కి వెళితే.. కలిగే ప్రమాదాల గురించి అమెరికన్లకు, ఇరానియన్ అమెరికన్లను హెచ్చరిస్తూ కొత్తగా అవగాహనా ప్రచారాన్ని యుస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ చేపట్టింది. తాజాగా అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ బ్రూస్ అమెరికన్లను, ముఖ్యంగా ఇరానియన్ వారసత్వం ఉన్నవారిని ఇరాన్‌కు వెళ్లవద్దని కోరారు. గురువారం (జూలై 10) ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'ఇరాన్‌కు ప్రయాణించడం వల్ల కలిగే తీవ్రమైన ప్రమాదాల గురించి అమెరికన్లను, ముఖ్యంగా ఇరానియన్ అమెరికన్లను హెచ్చరిస్తూ..యుఎస్ స్టేట్ విభాగం కొత్త అవగాహన ప్రచారాన్ని చేపట్టింది. ఇరాన్ ద్వంద్వ జాతీయతను గుర్తించదు. నిర్బంధించబడిన యుఎస్ పౌరులకు కాన్సులర్ సేవలను నిరాకరిస్తుంది. బాంబు దాడి ఆగిపోయినప్పటికీ ఇరాన్‌కి వెళ్లడం అంత సురక్షితం కాదు. ఇరాన్‌కు ప్రయాణించకుండా అమెరికన్లను హెచ్చరించడానికి మేము ఒక కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించాము. ఈ వెబ్‌సైట్‌లో శోధన చేస్తే.. మీకు సులభంగా అర్థమౌతుంది. ఇరాన్‌కి ప్రయాణించవద్దనే సందేశం స్పష్టంగా ఉంది. మీకు బహుళ భాషలలో సమాచారం అందుబాటులో ఉంది. మీరు అన్ని భాషలలో చెప్పగలరు. ప్రయాణ సలహాదారులకు కూడా ఇది అనుబంధంగా ఉంటుంది.' అని ఆమె అన్నారు.

## కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు హత్యా బెదిరింపులు



లోక్ జనశక్తి అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు హత్యా బెదిరింపులు వచ్చాయి. చిరాగ్‌ను చంపేస్తామంటూ సోషల్ మీడియా వేదికగా దుండగులు పోస్టులు పెట్టారు. ఈ విషయాన్ని ఎల్‌జెపి ప్రతినిధి రాజేష్ భట్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'టైగర్ మెరాజ్ ఇడిసి' అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో హత్య బెదిరింపు పోస్టులు పెట్టారని రాజేష్ తెలిపారు. చిరాగ్‌కు పెరుగుతున్న ప్రజాదరణ కారణంగానే ఈ బెదిరింపులు వచ్చాయన్నారు. ఈ బెదిరింపులపై పట్నాలోని సైబర్ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశామని, సంబంధిత వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని రాజేష్ భట్ తెలిపారు. బెదిరింపు వెనక తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో అభ్యర్థించినట్లు తెలిపారు. అయితే, ఆ ఇన్‌స్టా అకౌంట్ ఫేక్ అని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. కాగా.. ఈ ఏడాది చివర్లో బీహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి.

ఈ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని ఇటీవల చిరాగ్ ప్రకటించారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టడానికి కారణమైన బీహార్ ప్రజల కోసం పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే హత్యా బెదిరింపులచ్చాయి.

## మయన్మార్‌లోని బౌద్ధ ఆరామంపై వైమానిక దాడి

మయన్మార్‌లోని సెంట్రల్ సాగైంగ్ ప్రాంతంలోని బౌద్ధ ఆరామంపై జరిగిన వైమానిక దాడిలో ఆ ప్రాంగణంలో ఆశ్రమం పొందుతున్న కనీసం 23 మంది మరణించారని ప్రత్యేకవర్గాలు శుక్రవారం తెలిపాయి. దేశంలోని రెండో అతిపెద్ద నగరమైన మండలేకు వాయువ్యంలో 35 కిమీ. దూరంలో ఉన్న ఆశ్రమంలో జరిగిన సంఘటనపై మయన్మార్ సైన్యం ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. గతంలో, సైన్యం లక్ష్యాలపైనే దాడిచేస్తామని, ప్రతిఘటన దళాలను ఉగ్రవాదులని పేర్కొంది. ఫిబ్రవరి 2021లో ఎన్నికైన ఆంగ్‌సాన్ సూకీ ప్రభుత్వం నుండి సైన్యం అధికారాన్ని స్వాధీనం చేసుకున్నప్పటి నుండి మయన్మార్ అల్లకల్లోలంగా ఉంది.

ఇది అంతర్యుద్ధానికి దారితీసింది. శాంతియుత ప్రదర్శనలను బలప్రయోగం ద్వారా అణచివేసిన తర్వాత సైనిక పాలనను వ్యతిరేకించే వారు ఆయుధాలు చేపట్టారు. మయన్మార్ దేశంలో ఇప్పుడు చాలా ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం ఉంది.



## ట్రంప్ ప్రజల శత్రువు బ్రెజిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళనలు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న దారుణమైన టారిఫ్‌లకు వ్యతిరేకంగా బ్రెజిల్‌లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. వేలాది మంది నిరసనకారులు వీధుల్లోకి చేరి ఆందోళనలు జరిపారు. డోనాల్డ్ ట్రంప్ ప్రజల శత్రువు అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. పలు చోట్ల ఆయన దిష్టిబొమ్మలతో ర్యాలీలు జరిపి దహనం చేశారు. దక్షిణ అమెరికా దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 50 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటించిన విషయం విదితమే. అమెరికా అధ్యక్షుడి ప్రకటన తర్వాత బ్రెజిల్‌లో ఈ ఆందోళనలు జరిగాయి. పాలిస్టా అవెన్యూలో ఆందోళనకారులు ఆయన దిష్టిబొమ్మతో ఊరేగింపు జరిపారు. ట్రంప్ టారిఫ్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆ తర్వాత ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సావో పాలోలో జరుగుతున్న ఆందోళనలో నిరసనకారులు అధిక సంఖ్యలో గుమిగూడారు. ట్రంప్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ట్రంప్, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారోలోను పోలి ఉన్న ఫేస్ మాస్క్‌లను ధరించి నిరసన వ్యక్తం చేశారు. కాగా సోషల్‌మీడియా మూవ్‌మెంట్స్, యూనియన్లు ఈ ఆందోళనను నిర్వహించాయి. న్యాయమైన ఆర్థిక విధానాలపై డిమాండ్ చేశాయి. ప్రజలను పణంగా పెట్టి, బిలియనీర్లను రక్షించటాన్ని ఖండించాయి. అయితే 2022 ఎన్నికల్లో ఓటమికి సంబంధించిన విషయంలో అభియోగాలు ఎదుర్కొంటున్న బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో ప్రస్తుతం విచారణను ఎదుర్కొంటున్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ట్రంప్ టారిఫ్ వార్‌కు తెరలేపారు.

## ఐక్యరాజ్య సమితివ్యవస్థపైనే దాడి



మానవహక్కులపై ఐక్యరాజ్య సమితి ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై అమెరికా ఆంక్షలు విధించడాన్ని మానవ హక్కుల గ్రూపులు, ఐక్యరాజ్య సమితి అధికారులు తీవ్రంగా ఖండించారు. ఇలా ఐక్యరాజ్య సమితి నిపుణులను అమెరికా లక్ష్యంగా చేసుకోవడం వల్ల అంతర్జాతీయ జవాబుదారీ యంత్రాంగాలకు ముప్పు ఏర్పడుతుంద ని వారు హెచ్చరించారు. అమెరికా, ఇజ్రాయిల్‌లపై అల్బనీస్ రాజకీయ, ఆర్థిక యుద్ధ ప్రచారం జరుపుతున్నారని ఆరోపిస్తూ బుధవారం అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో ఈ ఆంక్షలను ప్రకటించారు. గాజాలో ఇజ్రాయిల్ సెటిల్‌మెంట్లతో, మిలటరీ ఆపరేషన్లతో 60కిపైగా కంపెనీలు లాభాలార్జిస్తున్నాయని అందులో అమెరికా కేంద్రంగా పనిచేసేవి లాక్‌హీడ్ మార్టిన్, మైక్రోసాఫ్ట్, కేటర్‌పిల్లర్ తదితరాలు వున్నాయని అల్బనీస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక నివేదికను వెలువరించారు. అది జరిగిన కొద్ది వారాలకే అమెరికా ఆంక్షలు విధించింది. తక్షణమే ఈ మారణకాండపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు విచారణ జరపాలని ఆ నివేదిక పిలుపిచ్చింది. తక్షణమే ఆంక్షలను ఎత్తివేయాలని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమిషనర్ వోల్కర్ టుర్క్ డిమాండ్ చేశారు. ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల మధ్య తీవ్రమైన విభేదాలు, భిన్నాభిప్రాయాలు వున్నప్పటికీ చర్చలు, సంప్రదింపుల ప్రక్రియను అనుసరించాలని ఆయన కోరారు. శిక్షాత్మక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడానికి బదులుగా అర్ధవంతమైన చర్చలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఐక్యరాజ్య సమితిలో స్విట్జర్లాండ్ ప్రతినిధి, ప్రస్తుతం మానవ హక్కుల మండలి అధ్యక్షుడైన జుర్గ్‌లాబర్ మాట్లాడుతూ, అల్బనీస్‌పై ఆంక్షలు పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. బెదిరింపులు లేదా ప్రతీకార చర్యలకు దూరంగా వుండాలని సభ్య దేశాలను కోరారు. ఇటువంటి చర్యలు ప్రమాదకరమైన ప్రమాణాలను నెలకొల్పుతాయని ఐక్యరాజ్య సమితి నిపుణులు హెచ్చరించారు. రష్యా మానవ హక్కుల ప్రతినిధి మరియానా కజరొవా మాట్లాడుతూ అమెరికా తీసుకున్న చర్యతో ఇతర దేశాలు కూడా ఇలాగే వ్యవహరించడానికి వెసులుబాటు కల్పించినట్లవుతుందని అన్నారు. మొత్తంగా ఐక్యరాజ్య సమితి వ్యవస్థపైనే దాడి అని వ్యాఖ్యానించారు. మానవ హక్కుల పర్యవేక్షక సంస్థ హెచ్‌ఆర్‌డబ్ల్యు కూడాఇదే రీతిలో ఆందోళనలు వ్యక్తం చేసింది.

## 9 నెలల క్రితం చనిపోయిన పాక్ నటి హుమైరా.. ఇప్పుడు వెలుగుచూసిన మృతదేహం



పాకిస్తాన్ నటి, మోడల్ హుమైరా అస్గర్ అలీ 9 నెలల క్రితం అంటే 2024 అక్టోబర్ లో మరణించిందని పోలీసులు భావిస్తున్నారు. చాలా కాలంగా ఆమె జాడ తెలియలేదు. కరాచీ లోని ఉన్నత స్థాయి ఇత్తెహాద్ కమర్షియల్ ప్రాంతంలో ఆమె మృతదేహాన్ని ఇప్పుడు కనుగొన్నారు. కుళ్లిపోయిన హుమైరా మృతదేహాన్ని దీంతో మిస్టరీ వీడింది. ఇప్పుడు పోరెన్సిక్ నిపుణులు, పరిశోధకులు రంగంలోకి దిగి డిజిటల్ పాదముద్ర ఆధారంగా ఆమె మరణానికి దారితీసిన సంఘటనలను కనిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు .హుమైరా అద్దెకు ఉంటున్న ప్లాట్ లోకి కోర్టు బెయిలిఫ్ ఒకరు వెళ్లి, ఆ ఇంటి తలుపులు తెరవాలన్న ఉత్తర్వులు అమలు చేసిన తర్వాత ఆమె అవశేషాలు కన్పించాయి. దాదాపు 9 నెలల పాటు చనిపోయిన ఆమెను ఎలా గుర్తించలేక పోయారో ఓ పెద్ద మిస్టరీ. ఈ మొత్తం ఉదంతంపై దర్యాప్తు జరుగుతోంది. హుమైరా మరణం నెల క్రితమే జరిగిందని ప్రాథమిక పోస్ట్ మార్టం నివేదికలు పేర్కొన్నాయి.కానీ ఆమె డిజిటల్ పాదముద్రలు మరో కథను చెప్పాయి. ఆమె కాల్ డీటైల్ రికార్డ్ ప్రకారం చివరి కాల్ 2024 అక్టోబర్ లో జరిగిందని పోలీసు డిప్యూటీ ఇన్ స్పెక్టర్ జనరల్ సయ్యద్ అసద్ రజా వివరించారు. ఫేస్ బుక్ లో ఆమె చివరిగా 2024 సెప్టెంబర్ 11న పోస్ట్ చేశారు.ఇన్ స్టాగ్రామ్ అప్ డేట్ సెప్టెంబర్ 30గా ఉంది.సెప్టెంబర్, అక్టోబర్ తర్వాత ఆమెను తాము ఎవరమూ చూడలేదని ఇరుగు పొరుగు వారు తెలిపారు.ఆమె మరణానికి కారణం ఏమిటో ఇంకా నిర్ధారణ కాలేదు. ఆత్మహత్యా, లేక ప్రమాదామా లేక ఎవరైనా నేరానికి పాల్పడ్డారా అన్న కోణాల్లో దర్యాప్తు జరుగుతోంది. ఫోరెన్సిక్ ప్రక్రియ కొనసాగుతోంది.

# చక్కని ఆరోగ్యం

## బీపీ, డయాబెటిస్ ఉన్నవారు అరటిపండ్లు తింటే ఏమవుతుంది..?

రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? డయాబెటిస్ అనేది ఒక జీవక్రియ రుగ్మత, దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే బాధితులకు అది తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. మనం ఏం తిన్నా, తాగినా, మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ అనే హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. కానీ, డయాబెటిస్ వచ్చినప్పుడు, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా పెరుగుతుంది. అయితే, బీపీ, షుగర్ బాధితులు అరటి పండు తింటే ఏమౌతుందో తెలుసా..? రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం..మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు వీలైనంత వరకు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. కానీ అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కానీ వాటిని తినడానికి ఒక మార్గం ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీకు డయాబెటిస్ ఉంటే రోజుకు ఒక అరటిపండు తినవచ్చు. అయితే,



అరటిపండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకోవడం మంచిది. అరటిపండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ 51. ఇతర తక్కువ GI మూలాలు లేదా ప్రోటీన్ వనరులతో వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. ఇది కాకుండా, ఎక్కువగా పండిన అరటిపండ్లను తినకుండా ఉండండి.


## వాల్‌నట్స్ తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్ని లాభాలో..!



రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి. వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యం అంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ లు డయాబెటిస్, బరువు తగ్గించడం, ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలక ప్రాత పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినటం వల్ల కలిగే మరిన్ని లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. వాల్‌నట్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వాల్‌నట్స్‌లో ఒమెగా-3 ఫ్యాటి యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచి మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. వాల్‌నట్‌లలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరచడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి సహాయపడతాయి. రోజు రెండు వాల్‌నట్స్ తినటం వల్ల దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వాల్‌నట్‌లు ఫైబర్, ప్రోటీన్‌లకు గొప్ప మూలం, ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతాయి. వాల్‌నట్‌లలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో వాల్‌నట్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బాగుంటుంది. వాల్‌నట్ చర్మాన్ని మెరిపిస్తుంది, ముడతలు తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపున 2 వాల్‌నట్లు నానబెట్టినవి తీసుకోవాలి.

## తెల్లశనగలు తింటే.. బరువు, షుగర్.. రెండూ తగ్గుతాయట..!

సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. మధుమేహం.. ప్రస్తుతం షుగర్ వ్యాధి కామన్‌గా మారిపోయింది. సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా నేటి రోజుల్లో చాలా మంది ఈ షుగర్ బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయిందంటే.. దానిని పూర్తిగా నిర్మూలించలేం.. కానీ, సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. రక్తంలోని చక్కర పరిమాణాలు పెరగడంతో పాటు తగ్గడం వంటి సమస్యలకు అనేక కారణాలు ఉండవచ్చు. నిజానికి



మంచి ఆహారం తీసుకుంటేనే షుగర్ లెవెల్ ఎల్లప్పుడు కంట్రోల్ గా ఉంటాయి. లేదంటే పెరగడం తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అల్పాహారంలో ఎల్లప్పుడూ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహార పదార్థాలు ఎక్కువగా ఉండేటట్టు చూసుకోండి. ఇలాంటివి తింటేనే షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారు ప్రతిరోజు తెల్ల శనగలను ఉడికించి తీసుకుంటే మంచి ఫలితాలు పొందుతారు. తెల్ల శెనగల్లు ఐరన్‌తో పాటు పొటాషియం ఎక్కువ, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ కలిగి ఉంటాయి. కాబట్టి రోజు తినడం వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. తెల్ల శనగలను తినడం వల్ల సులభంగా బరువు కూడా తగ్గొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో పుష్కలంగా ఫైబర్ లభిస్తుంది. ఇది వెయిట్ లాస్ అయ్యేలా చేస్తుంది. అలాగే తెల్ల శనగలను తినడం వల్ల జీర్ణ క్రియ సమస్యలు కూడా పూర్తిగా తగ్గిపోతాయని నిపుణులు తెలుపుతున్నారు.

## కొవ్వును వెన్నలాగా కరిగించే బట్టర్ ఫ్రూట్..!



ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి. అవకాడో ఆరోగ్యకరమైన, పోషకాలు అధికంగా ఉండే పండు. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు దీనిని తినడానికి ఇష్టపడరు. మీరు అవకాడోను క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఆరోగ్యం బాగుంటే, మీకు డాక్టర్‌తో అవసరమే ఉండదని చెబుతున్నారు. ప్రధానంగా ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవకాడోలో విటమిన్ K, C, B5, B6, E వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అవకాడోలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫుడ్. అవకాడో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అవకాడోలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. అవకాడోలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి.

## ఇవి తింటే రక్తహీనతకు చెక్!



రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుంది. నడక, యోగా రెండూ ఈ లక్ష్యాన్ని చేరుకోగలవు. అయితే, ఏది మెరుగైనది? వాటి ప్రయోజనాలు ఏమిటి? అనే సందేహాలు సాధారణమే. ఈ రెండింటి మధ్య తేడాలు, వాటిని మీ దినచర్యలో ఎప్పుడు, ఎలా చేర్చుకోవచ్చు అన్న వివరాలను ఇప్పుడు చూద్దాం. మీ ఆరోగ్యానికి ఏది సరైనదో ఎంచుకోడానికి ఇది మీకు సహాయపడుతుంది. శరీరానికి అత్యవసరమైన పోషకాలలో ఐరన్ ఒకటి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ రవాణాకు కీలకం. ఐరన్ లోపం వల్ల రక్తహీనత, అలసట, బలహీనత లాంటి సమస్యలు వస్తాయి. మాంసాహారులకు ఐరన్ తేలికగా లభిస్తుందని చాలామంది భావిస్తారు, కానీ శాకాహారులకు కూడా ఐరన్ పుష్కలంగా అందించే ఆహారాలు చాలా ఉన్నాయి. వాటిని మీ దైనందిన ఆహారంలో చేర్చుకుంటే, ఐరన్ లోపాన్ని సమర్థవంతంగా నివారించవచ్చు. ముఖ్యంగా, ఆకుకూరలు ఐరన్‌కు అద్భుతమైన మూలం. పాలకూర, బచ్చలికూర, మెంతికూర లాంటివి ఐరన్ తో పాటు విటమిన్లు, ఖనిజాలు కూడా అందిస్తాయి. ఇవి శరీరానికి బలాన్ని చేకూర్చి, రక్తహీనతను నివారిస్తాయి. పప్పు ధాన్యాలు కూడా ఐరన్‌తో నిండి ఉంటాయి. కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు లాంటివి ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది. వీటిలో ఫైబర్, ప్రోటీన్లు కూడా అధికంగా ఉంటాయి. గింజలు, విత్తనాలు కూడా ఐరన్ సమృద్ధిగా అందిస్తాయి. నువ్వులు, గుమ్మడి గింజలు, చియా సీడ్స్, అవిసె గింజలు, జీడిపప్పు, బాదం లాంటి వాటిలో ఐరన్ అధికం. వీటిని స్నాక్స్ లా తినవచ్చు లేదా వంటలలో చేర్చుకోవచ్చు. చిక్కుళ్ళు కూడా మంచి ఐరన్ వనరులు. రాజ్మా, చోలే, బ్లాక్ బీన్స్ లాంటివి ఐరన్ తో పాటు ఫైబర్ ను కూడా అందిస్తాయి. వీటితో పాటు, బంగాళాదుంపలు, పుట్టగొడుగులు, డార్క్ చాక్లెట్, టోఫు (సోయా పనీర్), ఎండు పండ్లు (ముఖ్యంగా ఖర్జూరం, ఎండు ద్రాక్ష) వంటివి కూడా ఐరన్ ను అధికంగా కలిగి ఉంటాయి. ఐరన్ శరీరం శోషించుకోవడానికి విటమిన్ సి చాలా అవసరం. కాబట్టి, ఐరన్ అధికంగా ఉన్న ఆహారాలతో పాటు నిమ్మకాయ, నారింజ, ఉసిరి వంటి విటమిన్ సి ఉన్న పండ్లను ఆహారంలో చేర్చుకోవడం తెలివైన పని. ఈ శాకాహారాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా ఐరన్ లోపం బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించవచ్చు.

## ఈ మాత్రలు వేసుకుంటున్నారా?

ఆధునిక జీవనశైలిలో నిద్రలేమి, ఆందోళన సర్వసాధారణ సమస్యలు. వీటిని తగ్గించుకునేందుకు చాలామంది వైద్యుల సలహా లేకుండానే నిద్ర మాత్రలు, ఆందోళన నివారణ మందులు వాడుతుంటారు. అయితే, ఇటీవల ఓ షాకింగ్ అధ్యయనం ఈ మందుల వాడకానికి, ప్రాణాంతక నరాల వ్యాధికి మధ్య సంబంధం ఉందని వెల్లడించింది. ఈ పరిశోధన ప్రజారోగ్య నిపుణులలో తీవ్ర కలకలం రేపింది. ఈ మందుల వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆధునిక జీవనశైలిలో నిద్రలేమి, ఆందోళన అనేవి సాధారణ సమస్యలుగా మారాయి. ఈ సమస్యలను అధిగమించడానికి చాలామంది వైద్యుల సలహా లేకుండానే నిద్ర మాత్రలు, ఆందోళన నివారణ మందులు వాడుతుంటారు. అయితే, ఇటీవల నిర్వహించిన ఓ షాకింగ్ అధ్యయనం ఈ మందుల వాడకానికి, ఒక ప్రాణాంతక నరాల వ్యాధికి మధ్య సంబంధం ఉందని వెల్లడించింది. ఇది ప్రజారోగ్య నిపుణులలో తీవ్ర కలకలం రేపుతోంది. ఆందోళన, నిద్రలేమి సమస్యలకు వాడే కొన్ని రకాల మందులు పెరిఫెరల్ న్యూరోపతి అనే తీవ్రమైన నరాల వ్యాధికి కారణం కాగలవని ఈ అధ్యయనం సారాంశం. పెరిఫెరల్ న్యూరోపతి అంటే మెదడు, వెన్నుపాము వెలుపల ఉన్న నరాల వ్యవస్థకు నష్టం కలగడం. ఈ నరాలు చేతులు, కాళ్ళకు, ఇతర శరీర భాగాలకు సంకేతాలను పంపుతాయి. ఈ నరాలు దెబ్బతిన్నప్పుడు, తిమ్మిర్లు, మంట, నొప్పి, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో, ఇది తీవ్రమైన శారీరక అంగవైకల్యానికి దారితీస్తుంది. ఈ పరిశోధన కోసం శాస్త్రవేత్తలు పెద్ద సంఖ్యలో వ్యక్తుల ఆరోగ్య రికార్డులను విశ్లేషించారు. నిద్ర, ఆందోళనకు మందులు వాడుతున్న వారిలో పెరిఫెరల్ న్యూరోపతి వచ్చే ప్రమాదం గణనీయంగా అధికం అని గుర్తించారు. మందుల మోతాదు, వాడిన సమయం పెరిగే కొద్దీ ప్రమాదం కూడా పెరుగుతుందని అధ్యయనం తెలియజేసింది. ఈ పరిశోధన ప్రజలకు ఒక తీవ్రమైన హెచ్చరిక. నిద్రలేమి లేదా ఆందోళనతో బాధపడేవారు స్వీయ వైద్యం మానుకోవాలి. తప్పనిసరిగా వైద్య నిపుణులను సంప్రదించాలి. వారు సూచించిన చికిత్సా పద్ధతులను అనుసరించాలి. మందుల వాడకం అవసరమైతే, వాటి ప్రయోజనాలు, ప్రమాదాల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. దీర్ఘకాలిక వాడకం వల్ల వచ్చే దుష్ప్రభావాలపై అప్రమత్తంగా ఉండాలి. జీవనశైలి మార్పులు, యోగా, ధ్యానం లాంటివి నిద్రలేమి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి.

# సినిమా

## ‘సూపర్‌మ్యాన్’ సినిమాకు సెన్సార్ కట్స్





సినిమా సెన్సార్‌పై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ తీసుకుంటున్న నిర్ణయాలు మరోసారి విమర్శలకు దారి తీస్తున్నాయి. ఈ ఏడాది విడుదలైన మోహన్‌లాల్ ఎంపురాన్ సినిమాతో పాటు, ఇటీవల వచ్చిన జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాలకూ సెన్సార్ పలు కోతలు సూచించిన విషయం తెలిసిందే. దీంతో సెన్సార్ బోర్డు నిర్ణయాలపై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఇండియాలో తాజాగా విడుదలైన హాలీవుడ్ చిత్రం ‘సూపర్‌మ్యాన్’ సినిమాలో కూడా 33 సెకన్ల రొమాన్స్ సన్నివేశాన్ని తొలగించడంపై సినీ ప్రియులు, విశ్లేషకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఇష్టానుసారం కత్తిరించడం వల్ల సినిమా తన సహజత్వాన్ని కోల్పోతుందని, కొన్ని చోట్ల సన్నివేశాలు అర్థం కాకుండా ఉన్నాయని ఇటీవల ప్రీమియర్ చూసిన ప్రేక్షకులు పేర్కొన్నారు. అయితే సెన్సార్ తీసుకుంటున్న ఈ ఏకపక్ష నిర్ణయాలపై నటి శ్రేయా ధన్వంతరి ఆగ్రహం వ్యక్తంచేశారు. సూపర్‌మ్యాన్ సినిమాలో సెన్సార్ కట్ చేసింది నిజమైతే, ఈ ఘటన తనకు నవ్వు తెప్పిస్తుంది అన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక అనవసరమైన విషయం మన దృష్టికి వస్తుందని, ఇది మనకున్న సమస్యల్లో చిన్నదే కావచ్చు కానీ మిగతా పెద్ద సమస్యల గురించి మనం ఏమైనా ఆలోచిస్తున్నామా అంటే లేదు. ఇలానే ప్రతిరోజూ ఏదో ఒక చెత్త విషయం జరుగుతూనే ఉందంటూ శ్రేయా తన ఆవేదన వ్యక్తం చేసింది. శ్రేయా సినిమాల విషయానికి వస్తే, తెలుగులో నాగ చైతన్య ‘జోష్’ సినిమాతో పాటు ‘స్నేహగీతం’ సినిమాలో నటించారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చిన ‘ది ఫ్యామిలీ మ్యాన్’ వెబ్ సిరీస్ శ్రేయాకి మంచి గుర్తింపును తీసుకువచ్చింది.

## రీఎంట్రీ ఇస్తోన్న వడ్డే నవీన్ కాకపోతే ఓ ట్విస్ట్!



సినిమా ఇండస్ట్రీలో స్టార్‌డమ్ సంపాదిస్తే సరిపోదు, దాన్ని అలాగే కాపాడుకోగలిగాలి. లేదంటే ఏమాత్రం తేడా వచ్చినా వెండితెరపై కనిపించకుండా పోతారు. టాలీవుడ్ హీరో వడ్డే నవీన్ విషయంలో ఇదే జరిగింది. ఒకప్పుడు ఎన్నో హిట్ సినిమాలు చేసిన ఇతడు చాలా కాలంగా తెలుగు తెరకు కనిపించకుండా పోయాడు. ప్రముఖ నిర్మాత వడ్డే రమేశ్ కుమారుడిగా నవీన్ ఇండస్ట్రీలో అడుగుపెట్టాడు. కోరుకున్న ప్రియుడు చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. రెండో సినిమా పెళ్లితో నవీన్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. మనసిచ్చి చూడు, స్నేహితులు, చెప్పాలని ఉంది, చాలా బాగుంది, మా ఆవిడ మీద ఒట్టు మీ ఆవిడ చాలా మంచిది వంటి పలు సినిమాలతో ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. చివరగా 2016లో ఎటాక్ చిత్రంలో కనిపించాడు. ఆ తర్వాత వెండితెరపై కనిపించనేలేదు. 9 ఏళ్ల తర్వాత ఇతడు విలన్‌గా రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ఆ మధ్య ప్రచారం జరిగింది. కానీ ఇంతవరకు దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. యాక్టింగ్ సంగతి పక్కనపెడితే నవీన్ నిర్మాతగా మారనున్నాడు. వడ్డే క్రియేషన్స్ పేరిట నిర్మాణ సంస్థను ప్రారంభించినట్లు తెలుస్తోంది. నటుడిగా కమ్‌బ్యాక్ ఇస్తాడనుకుంటే ఇలా నిర్మాత అవతారం ఎత్తి ట్విస్ట్ ఇచ్చాడంటున్నారు అభిమానులు. ఏదేమైనా సినిమా ఇండస్ట్రీలో నవీన్ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నారు.

## పెళ్లి అంటేనే భయమేస్తోంది



ఇంటర్నెట్ డెస్క్: తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకుంటుంటారు నటి శ్రుతి హాసన్ మరికొన్ని రోజుల్లో ‘కూలీ’తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. శ్రుతి పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే..

**అది జీవితకాలపు బాధ్యత..**

“నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యత”

**తొలి విజయాన్ని ఇచ్చిన టాలీవుడ్..**

“పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన ‘గబ్బర్ సింగ్’లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలేనన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది”

**ఒకరితో ఒకరిని పోల్చలేం..**

“మా నాన్న రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. ‘కూలీ’ సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం” అని శ్రుతి వివరించారు.

## ఓటీటీలోకి ‘కలియుగం-2064’



ఇంటర్నెట్ డెస్క్: శ్రద్ధా శ్రీనాథ్, కిశోర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘కలియుగం-2064’ ప్రమోద్ సుందర్ దర్శకత్వంలో రూపొందింది. తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రం మే 9న విడుదలైంది. ఇప్పుడీ మూవీ సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. ఆహా వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. గతేడాది సైన్స్ ఫిక్షన్ మూవీ ‘కల్కి 2898 ఏడీ’ ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇదేతరహాలో ‘కలియుగం-2064’ను రూపొందించారు. గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. 2064 సంవత్సరంలో ఈ మానవాళికి ఏమవుతుంది.. ఎలాంటి మార్పులు సంభవిస్తాయి? అనే విషయాల్ని ఆధారంగా చేసుకొని తెరకెక్కించారు.

## బుల్లితెరపై సర్ప్రైజ్ ఇచ్చిన తండేల్



హిట్టు కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్న నాగచైతన్యకు తండేల్ రూపంలో సూపర్ సక్సెస్ దక్కడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. ఫిబ్రవరిలో రిలీజైన ఈ ఎమోషనల్ ఎంటర్ టైనర్ చైతుకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచి మార్కెట్ ని నిలబెట్టింది. మరీ ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే స్థాయిలో కాకపోయినా డ్రైగా అనిపించే ఫిబ్రవరిలో అంత విజయం సాధించడం విశేషమే. అయితే అసలు ట్విస్టు ఇది కాదు. తండేల్ హోమ్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ అయ్యిందని చెప్పడానికి శాటిలైట్ టిఆర్పి రేటింగ్ నిదర్శనంగా నిలుస్తోంది. నిజానికి ఇంత రెస్పాన్స్ బహుశా ఫ్యాన్స్ ఊహించి ఉండరు.టీవీ వర్గాల రిపోర్ట్స్ ప్రకారం తండేల్ టెలివిజన్ ప్రీమియర్ 10.32 రేటింగ్ తెచ్చుకుంది. ఈ సంవత్సరం ఇలా డబుల్ డిజిటల్ తెచ్చుకున్న సినిమాలు రెండే. సంక్రాంతికి వస్తున్నాం 15.92 తో అగ్ర స్థానంలో ఉండగా పుష్ప 2 ది రూల్ 12.61 తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఇప్పుడు తండేల్ మూడో స్థానం తీసుకుంది. వెంకటేష్, బన్నీ సినిమాలతో పోలిస్తే చైతు మూవీ థియేట్రికల్ గా భీభత్సంగా ఆడలేదు. కానీ చిన్నితెరపై మాత్రం వాటితో పోటీ పడే స్థాయిలో పెర్ఫార్మ్ చేసింది. సముద్రం బ్యాక్ డ్రాప్, చైతన్య సాయిపల్లవిల జంట, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెరసి రీచ్ ఎక్కువ వచ్చేందుకు దోహదపడ్డాయి. ఒకపక్క శాటిలైట్ మార్కెట్ అంతకంతా పడిపోతోందని నిర్మాతలు టెన్షన్ పడుతున్న ట్రెండ్ లో తండేల్ కొచ్చిన నెంబర్లు ఉత్సాహాన్ని ఇచ్చేవే. కాకపోతే అన్ని సినిమాలకు ఇలాంటి ఫలితాలు ఆశించలేం. ఓటిటిలో నెల రోజులకే కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు వస్తున్న నేపథ్యంలో యాడ్స్ తో కూడిన ప్రసారాన్ని చూసేందుకు ఎక్కువ శాతం ప్రేక్షకులు మొగ్గు చూపడం లేదు.

# రాజాసింగ్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటీ

**హైదరాబాద్ :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భారతీయ జనతా పార్టీ ఆమోదించింది. దీంతో రాజాసింగ్ భవిష్యత్ నిర్ణయం ఎలా ఉంటుందన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే రాజాసింగ్ రాజీనామా చేసినప్పుడు ఆల్టర్నేటివ్ ప్లాన్ సిద్ధం చేసిపెట్టుకున్నట్లు సమాచారం. ఇటీవల బీజేపీ అధ్యక్ష పదవి కోసం రాజాసింగ్ తాను కూడా పోటీ చేసేందుకు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చినప్పుడు నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారంటూ ఆయన పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా లేఖ సమర్పించారు. దీంతో పాటు పార్టీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఎంపికపై కూడా పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ అధినాయకత్వం సీరియస్ గా తీసుకుంది.తన రాజీనామా లేఖను కిషన్ రెడ్డికి ఇచ్చారు. రాజాసింగ్ రాజీనామాను ఆమోదించింది. .. అయితే రాజాసింగ్ పదకొండేళ్ల క్రితం బీజేపీలో చేరారు. వరసగా మూడు సార్లు రాజాసింగ్ కు బీజేపీ టిక్కెట్ ఇచ్చింది. దీంతో గోషామహల్ నుంచి మూడు సార్లు 2014, 2018, 2023 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే వరస వివాదాలు ఆయన కొని తెచ్చుకున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఆయనపై కేసులు నమోదయ్యాయి. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంలోనూ, ఎంఐఎంపై విరుచుకుపడటంలోనూ బీజేపీ నేతల కంటే రాజాసింగ్ ముందుటారు. హిందుత్వం కోసమే తాను పనిచేస్తున్నట్లు రాజాసింగ్ చెబుతారు. అయితే మొన్న రాజీనామా చేసిన సమయంలోనూ తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో చేరబోనని, తనకు, ఆ పార్టీ సిద్ధాంతాలు పడవని తెలిపారు. బీజేపీలో చేరినా ఆయనకు తనకు పదవుల విషయంలో అన్యాయం జరిగిందని భావించారు. శాసనసభపక్ష పదవి కూడా ఆయనకు దక్కలేదు. అందుకు కారణం ఆయన ఎవరి మాటవినరు. తాను తప్ప మరెవ్వరూ హిందుత్వం కోసం పనిచేయరన్న భావనతో ఆయన ఉంటారు. తనకు మించిన హిందుత్వ వాది మరొకరు



ఉండరని తనకు తానే అనుకుంటారు. అందుకే బీజేపీలో ఉన్న నేతలను కూడా లెక్కచేయరు.శాసనసభ పక్ష నేతగా పదవి దక్కకపోవడానికి కూడా రాజాసింగ్ వ్యవహార శైలి కారణమని, బీజేపీలో 90 శాతం మంది రాజాసింగ్ ను వ్యతిరేకిస్తారు కాబట్టి ఇటు ఆపదవితో పాటు అటు పార్టీలోనూ మూడు దఫాలు ఎమ్మెల్యేగా ఎన్నికయినా ఎలాంటి పదవులు దక్కలేదు. ఇది వాస్తవం.... కానీ రాజాసింగ్ మాత్రం రాజకీయాల నుంచి దూరం జరిగే అవకాశం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఆయన రాజీనామాను పార్టీ ఆమోదించడంతో ఇక తదుపరి ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేస్తారంటున్నారు. ప్రస్తుతం రాజాసింగ్ అమర్ నాథ్ యాత్రలో ఉన్నారు. యాత్ర నుంచి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారంటున్నారు. అందుకు కారణం ఆయన శివసేనలో చేరతారంటున్నారు. శివసేనలో చేరి ఇక్కడ పార్టీ అభ్యర్థిగా ఉప ఎన్నికలో గెలిచి తన సత్తా ఏంటో గోషామహల్ లో చూపాలని రాజాసింగ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. అందుకే ఆయన తన రాజీనామా ఆమోదించిందని తెలిసిన వెంటనే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న కలతో పగలనక, రాత్రనక పనిచేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను తాను ఢిల్లీకి తెలియచేయలేకపోయినా, తాను హిందుత్వం కోసమే పనిచేస్తుంటానని, హిందూ సమాజ హక్కులకసం తన గొంతుక వినిపిస్తుంటానని ట్వీట్ చేయడం దీనికి బలం చేకూరుస్తుంది. అదేజరిగితే ఉపఎన్నికలు జరిగితే గోషామహల్ లో బీజేపీకి కష్టకాలమేనని చెప్పాలి.

# కొండా అంశాన్ని ఏం చేద్దాం

**వరంగల్ :** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై చర్య తీసుకోవాల్సిందేనని వరంగల్ కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరినట్లు తెలిసింది. లేకుంటే తాము ఇలాంటి అవమానాలను ఎదుర్కొనాల్సి ఉంటుందని, ఖచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందేనని పట్టుబడుతున్నారు. ఈరోజు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ముందు వరంగల్ కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మాట అనిపించుకుంది తామని, తిరిగి తమనే క్రమశిక్షణ కమిటీ ముందుకు పిలవడమేంటని వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కమిటీ ఎదుట అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అయితే వాస్తవాలు తెలుసుకోవాలంటే ఇరు పక్షాల వాదనలను ఎవరైనా వినాల్సి ఉంటుందని, సమస్యకు పరిష్కారం కనుగొనాలంటే అందరి వాదనలను వినాల్సిన బాధ్యత కమిటీ మీద ఉంటుందని చెప్పారు... అయితే వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రం తాము ఇక ఎక్కువ సమయం ఉపేక్షించలేమని, కొండా మురళి తన ఇష్ట మొచ్చినట్లు మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని తెలిపారు. తాము ఆ నిర్ణయం తీసుకోక ముందే కొండా మురళిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే తాము హైకమాండ్ వరకూ వెళ్లి తమ నిరసనను తెలియజేస్తామని క్రమశిక్షణ కమిటీ ఎదుట చెప్పినట్లు తెలిసింది. తమను బహిరంగంగానే దూషించిన కొండా మురళిని అలా వదిలేస్తే ఇక తమను ఎవరు జిల్లాలో లెక్క పెడతారని, తమకు ఫ్రీ హ్యాండ్ ఇస్తే తాము కూడా బహిరంగంగానే కొండా కుటుంబం పై విమర్శలు చేయడానికి రెడీ గా ఉన్నామని కూడా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మల్లు రవికి చెప్పినట్లు తెలిసింది. తమను దూషించిన వారిని వదిలేసి... అందుకు మల్లు రవి తనకు కొంత సమయం ఇవ్వాలని కోరారని, కమిటీ సమావేశంలో జరిగిన విషయాలు మీడియాకు చెప్పవద్దని కూడా ఎమ్మెల్యేలకు మల్లు రవి సూచించారు. కాగా వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లబ కొండా మురళిగా మారిపోయింది. ఈ వివాదం తెగదు తెల్లారేటట్లు లేదని ఎమ్మెల్యేలే కమిటీ ఎదుట అసహనం



వ్యక్తం చేసినట్లు సమాచారం. తమను దూషించిన వ్యక్తి నేరుగా కమిటీని కలసి, చివరకు వినతి పత్రంలోనూ తమను తప్పుపడుతూ ఇచ్చినప్పటికీ కమిటీ ఏం చేయకుండా మీన మేషాలు లెక్క పెడితే ఎలా? అని ప్రశ్నించినట్లు తెలిసింది. తాము కూడా బహిరంగ వేదికలపై విమర్శలు చేసుకుంటూ పోతే పార్టీ పరువు బజారున పడుతుందని కూడా ఒక రకంగా హెచ్చరించినట్లు తెలిసింది. క్రమశిక్షణ కమిటీ సంఘం కమిటీ ఛైర్మన్ మల్లు రవి వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అందరినీ భోజనాలకు పిలవగా, అందుకు వారు సున్నితంగా నిరాకరించి వెళ్లడం కూడా కమిటీపై అసంతృప్తిని వెళ్లగక్కినట్లయిందని అంటున్నారు. మరొక వైపు క్రమశిక్షణ కమిటీ కొండా మురళిపై చర్యలు తీసుకుంటుందా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు ఎమ్మెల్యేల ఒత్తిడి, మరొక వైపు జిల్లాలో బలమైన నాయకుడు మధ్య జరిగిన వివాదం కావడంతో సున్నితంగా దీన్ని పరిష్కరించడానికి క్రమశిక్షణ కమిటీ ప్రయత్నిస్తుందని తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని ఇద్దరినీ పిలిచి కూర్చోబెట్టి మాట్లాడితే తప్ప సమస్యకు పరిష్కారం లభించదన్న అభిప్రాయం నేతల్లో వ్యక్తమవుతుంది. తెలంగాణ కాంగ్రెస్ లో క్రమశిక్షణ కమిటీ అంటే పెద్దగా ఎవరికీ భయం ఉండదు. ఎందుకంటే ఆ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ.ఎవరిపైనైనా చర్యలు తీసుకుంటారన్నది మాత్రం అత్యాశే అవుతుంది.

## ఇందిరమ్మ క్యాంటిన్లు...

-మొదటిపేజీ తరువాయి

హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ రూపొందించిన టిఫిన్ మెనూను అమలు చేయనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిల్లెట్ ఆహారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రోజుకో రకమైన అల్పాహారాన్ని.. అత్యంత తక్కువ ధరకే సామాన్యులకు అందించనున్నారు. ఈ మెనూలో భాగంగా 6 రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో రకం టిఫిన్ వడ్డించనున్నారు. మెనూలో ఉన్న టిఫిన్ లిస్ట్ రోజు వారిగా ఇలా ఉండబోతుంది.

1వ రోజు: మిల్లెట్ ఇడ్లీ (3), సాంబార్, చట్నీ/పొడి
2వ రోజు: మిల్లెట్ ఉప్మా, సాంబార్, మిక్స్ చట్నీ
3వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ
4వ రోజు: ఇడ్లీ (3), సాంబార్, చట్నీ
5వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ
6వ రోజు: పూరీ (3), ఆలూ కూర్మా

ఇందిరమ్మ క్యాంటీన్లలో వడ్డించే ప్రతి టిఫిన్‌కు సరిపోయేలా ఖచ్చితమైన గ్రాముల వారీగా పదార్థ పరిమాణాలూ నిర్ణయించారు. ఉదాహరణకి మిల్లెట్ ఇడ్లీ తీసుకుంటే.. ఒక్కో ఇడ్లీ 45 గ్రాములు, సాంబార్ 150 గ్రాములు, చట్నీ 15 గ్రాములుగా ఉండనుంది. ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం జీహెచ్ఎంసీ 139 ప్రాంతాల్లో కొత్త కంటైనర్లను ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం మొత్తం రూ.11.43 కోట్ల ఖర్చు చేయనున్నారు. ఈ క్యాంటీన్‌లలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ, పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యం. పేద, మధ్య తరగతి ప్రజల కోసం రూపొందించిన ఈ పథకం.. వారికి తక్కువ ధరకే ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని అందించడంలో మైలురాయిగా నిలవనుంది అంటున్నారు అధికారులు.

## ఫోర్త్ సిటీటూ అమరావతి...

# కొత్త జాతీయ రహదారి

**హైదరాబాద్ :** తెలంగాణ నుంచి ఎగుమతులు, దిగుమతులు సులభతరం చేసేందుకు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంటోంది. అందులో భాగంగా హైదరాబాద్ ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మాణం, అక్కడి నుండి మచిలీపట్నం పోర్టుకు రైలు మార్గం నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని తెలంగాణ అధికారులు ఏపీకి వివరించారు. వీటికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగా.. ఏపీ స్పందన కోసం తెలంగాణ ఎదురుచూస్తోంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా ఆధారిత అభివృద్ధి దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఎగుమతులు, దిగుమతులను సులభతరం చేయడానికి కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే, డ్రైపోర్ట్–పోర్ట్ రైలు మార్గాల నిర్మాణాన్ని ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదనలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు, ఏపీతో మెరుగైన అనుసంధానానికి మార్గం సుగమం చేయనున్నాయి. హైదరాబాద్ సమీపంలోని ఫోర్త్‌సిటీ నుంచి ఏపీలోని అమరావతి వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవల కేంద్ర హోంశాఖ నిర్వహించిన ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై జరిగిన సమావేశంలో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి గ్రీన్‌సిగ్నల్ లభించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్ర ఉపరితల రవాణాశాఖకు సూచించింది.ప్రస్తుతం హైదరాబాద్–విజయవాడ మధ్య 65వ నంబరు జాతీయ రహదారి ఉంది. అయితే, కొత్త ఎక్స్‌ప్రెస్ హైవేను హైదరాబాద్ నుంచి కాకుండా హైదరాబాద్‌కు భవిష్యత్ నగరంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్న ఫోర్త్‌సిటీ నుంచి నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆలోచనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్అండ్‌బీ స్పెషల్ సీఎస్‌లతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చర్చించారు.అమరావతి–ఫోర్త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే ఇది విజయవాడ–హైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతర రోడ్డు అవుతుందని తెలంగాణ అధికారులు ఏపీ అధికారులకు వివరించారు. ప్రస్తుత జాతీయ రహదారికి అటూఇటూగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్‌లా తయారవుతుందని చెప్పారు. మధ్యలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కువ ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ ఎలైన్‌మెంట్‌పై ఆంధ్రప్రదేశ్ స్పందన కోసం తెలంగాణ సర్కార్ ఎదురుచూస్తోంది.తీరప్రాంతం లేకపోవడంతో ఓడరేవులు లేవు. దీంతో బియ్యం, చమురు, ఎరువులు, సిమెంటు వంటి వస్తువుల ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు ఎదురవుతున్నాయి.

## తెలంగాణలో రెండురోజులు వానలు



తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి జల్లులు కురిసే అవకాశాలున్నాయని, పలుచోట్ల బలమైన ఈదురుగాలులు వీచేందుకు అవకాశం ఉందని వివరించింది. గడిచిన 24 గంటల్లో నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, హన్మకొండ, సూర్యాపేట, ఖమ్మంతో పాటు పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి.

## కవిత ఏ పార్టీ అన్నది అర్థం కావడం లేదు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.



**కవిత ఏ పార్టీ అన్నది అర్థం కావడం లేదు**

ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఏ పార్టీలో ఉందనే విషయం అర్థం కావడం లేదని సెటైర్లు వేశారు మహేష్ కుమార్ గౌడ్. బీఆర్ఎస్‌లో దెయ్యాలు ఉన్నాయా? లేదా?, దెయ్యాల పీడ వదిలిందా?, కవిత ఎందుకు స్పందించడం లేదు? అని టీపీసీసీ ప్రెసిడెంట్ ప్రశ్నించారు. కవిత బీఆర్ఎస్ పార్టీకి ఎందుకు రాజీనామా చేయడం లేదని నిలదీశారు. బీసీ రిజర్వేషన్లపై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

## 'కాంగ్రెస్ కుట్ర.. బిల్లు పెండింగ్‌లో ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?



**ఢిల్లీ:** బీసీల విషయంలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ ద్వంద్వవైఖరితో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్. కాంగ్రెస్ పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది అది తేలకముందే ఆర్డినెన్స్ తీసుకురావడంలో మతలబు ఏమిటి? అని ప్రశ్నించారు. కేంద్రం మీద నిందలు వేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. 'బీసీలను తమ ప్రయోజనాల కోసం రాజకీయ అస్త్రాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వాడుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి వద్దకు బిల్లు పంపి చేతులు దులుపుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం మంత్రివర్గ తీర్మానం చేయడం బీసీలను వంచించడమే. షెడ్యూల్–9లో పొందుపరిస్తేనే రిజర్వేషన్లకు రక్షణ ఉంటుంది. మీరు పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. అది తేలకముందే ఆర్డినెన్స్ తీసుకురావడంలో మతలబు ఏమిటి?. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో బిల్లు ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?. ఒకవేళ ఆమోదించిన కోర్టులలో నిలబడతాయా?. కాంగ్రెస్ పార్టీ చేసిన కుల సర్వే తప్పులతడకగా ఉంది. కేంద్రం మీద నిందలు వేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంగిత జ్ఞానం లేకుండా వ్యవహరిస్తుంది. బుర్ర వెంకటేశం నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ గణాంకాలు ఎందుకు బయట పెట్టడం లేదు?. ఎంతమంది బీసీలు ఉన్నారనే లెక్క ముఖ్యం కాదు. బీసీ కులాల్లో ఎంతమందికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కిందో చెప్పాలి. ఈ వివరాలను దాచిపెట్టడం బీసీలను మోసం చేయడమే అవుతుంది. వికాస్ కిషన్ వర్సెస్ మహారాష్ట్ర కేసులో రిజర్వేషన్లు కల్పించడం రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అయితే దీనికి ట్రిపుల్ టెస్ట్ అవసరమని సుప్రీం వెల్లడించింది. 50% రిజర్వేషన్లకు మించి వద్దని సుప్రీంకోర్టు చెబుతోంది. దాన్ని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలి. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ తగ్గించి వారికి అన్యాయం చేసింది. కామారెడ్డి డిక్లరేషన్లు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న హామీ ఏమైంది? అని ప్రశ్నించారు.

## కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు

**సిద్దిపేట:** కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. "వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయి? రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.

# పరిసరాల పరిరక్షణకు ముందున్న పిల్లలు.

-కోరుట్లలో విద్యార్థులచే ప్లాంటేషన్ ర్యాలీ.




కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మిలియన్ ట్రీస్ కార్యక్రమం చేపట్టిన చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సిఐఓ) నేతలు శనివారం కోరుట్ల పట్టణంలో ఓ వైవిధ్యమైన ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ స్థానిక ఒరియంటల్ స్కూల్ నుంచి ప్రారంభమై న్యూ బస్ స్టాండ్ వరకు కొనసాగింది ఈ సందర్భంగా పిల్లల చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని చెట్లు నాటండి భవిష్యత్ ను కాపాడండి అంటూ నినాదాలతో గాలిని హరితవనంగా మార్చే సందేశాన్ని ప్రజలకు అందించారు అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి భూమిని రక్షిద్దాం అని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ ర్యాలీ ద్వారా కొనసాగుతున్న జూన్ 25 నుంచి జూలై 25 వరకు సాగనున్న మిషన్ ప్లాంటేషన్ ఉద్యమానికి ప్రజల మద్దతు లభిస్తుందనే ఆశ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల ప్రెసిడెంట్ ఇల్యాస్ అహ్మద్ ఖాన్ యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ మొహమ్మద్ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం.

-బీసీ రిజర్వేషన్ బిల్లుపై సంబరాలు.

-కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల చిత్రపటాలకు పాలాభిషేకం.

-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి రిజర్వేషన్ బిల్లు 42 శాతం కేంద్రం ఆమోదం తెలిపినందుకు మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను క్యాబినెట్ ఆమోదం తెలపడం జరిగిందన్నారు సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగనాన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డుల మంజూరు చేయడమే కాకుండా రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు 9 రోజుల వ్యవధిలోనే తొమ్మిది కోట్ల రైతుబంధు వేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు 21 వేల కోట్ల రైతు రుణమాఫీని కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిందన్నారు గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇంట్లో మంజూరు చేయడం జరిగిందన్నారు కానీ గడిచిన 10 సంవత్సరాలలో కేవలం పార్టీ అభ్యర్థులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరిగిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో 3500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ప్రోసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను ఓర్వలేక కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆయన తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారన్నారు ఖాదీ బోర్డు భూములను తమ పార్టీ నేతలకు అతి తక్కువ ధరలకు కట్టబెట్టిన మాట వాస్తవం కాదా ఖాదీ బోర్డులో అవినీతిపై జరుగుతున్న ఎంక్వయిరీ నీ పక్కదో పట్టించేందుకు కల్వకుంట్ల కుటుంబం ప్రయత్నం చేస్తుందన్నారు కాళేశ్వరం ప్రాజెక్టులో 100 కోట్లు కమిషన్ తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నరసింహారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చరణ్ ఇవి బైక్ షోరూం ప్రారంభం.

-కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మెట్పల్లి రోడ్డులో చరణ్ ఇవి బైక్ షోరూం ను శనివారం ప్రారంభించగా ఇట్టి ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు ఈ సందర్భంగా చరణ్ ఇవి బైక్ షోరూం నిర్వాహకులు జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు చరణ్ ఇవి బైక్ షోరూం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నేత కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పోచంపల్లి ప్రేమ్ కుమార్ వాళ్ళ తండ్రి రాజం ఇటీవల మృతి చెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లకొండ లింగ గౌడ్ ఈ కార్యక్రమంలో కాయితి నాగరాజు ఎండి అజీమ్ లింగాగౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విజయ గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి నాయకులు భూపతి సాయబు భూపెల్లి రాజా గంగారం తదితరులు పాల్గొన్నారు

# దేవాలయ హుండీ లెక్కింపు.

కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శివారులో గల శ్రీ సాయిరామ దేవాలయ హుండీ లెక్కింపు తేదీ 15 7 2025 మంగళవారం ఉదయం 10 గంటలకు దేవాలయ మండపంలో కుండీలను విప్పి లెక్కించుటకు నిర్ణయించడం అయినది ఇట్టి హుండీలను దేవాదాయశాఖ అధికారులు భక్తులు పట్టణ పుర ప్రముఖులు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సభ్యుల సమక్షంలో విప్పి లెక్కించుటకు నిర్ణయించడమైనదని దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే కాంతరెడ్డి తెలిపారు

# ధ్వంసమైన కల్వర్టు నిర్మాణాన్ని త్వరగా చేపట్టండి.

-మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన 7వ వార్డు కాంగ్రెస్ నేతలు



మెట్ పల్లి జూలై 12 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ ఏడో వార్డులోని హనుమాన్ నగర్ ఇస్లాంపురంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లను తీసివేయగా అక్కడ ఉన్న కల్వర్టులు ధ్వంసం అయ్యాయి దాని వలన వాహనాలు వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది ఈ విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సూచన మేరకు మెట్పల్లి పట్టణ ఏడో వాడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ శనివారం మున్సిపల్ కమిషనర్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ జాకీర్ తో పాటు అబ్దుల్ ఖయ్యూం నిసార్ గౌస్ తదితరులు పాల్గొన్నారు

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ.

-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని అందుకే ప్రజల సౌకర్యార్థం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా శనివారం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సర్వే నెం.186 నుండి డంపింగ్ యార్డ్ ని తక్షణమే తరలించాలి

-ప్రజానాయకుడు ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, జులై 12,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా సర్వే నెంబర్ 186 నందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం జరిగింది. డంపింగ్ యార్డ్ పక్కన డబుల్ బెడ్ రూమ్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల నిర్మాణం జరిగింది. డబుల్ బెడ్ రూమ్ లో కి ప్రజలు రావడం, గత ఐదు సంవత్సరాలుగా నిజాంపేట్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ కి చెత్త తరలించడానికి కాంట్రాక్టర్లకి దాదాపు 25 కోట్లు పైన చెల్లించిన మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గత అధికార బి అర్ ఎస్ పార్టీ కార్పొరేషన్ మేయర్, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కాంట్రాక్టర్ల నుంచి కమిషన్ల కోసమే కొనసాగించారని ఇప్పుడు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికార పార్టీ నాయకులు కనీసం సమస్యను పరిష్కరించడానికి ప్రాసెస్ యూనిట్ 5 కోట్లతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్న చేయకపోవడంలో ఉద్దేశం అదే కనిపిస్తుందని, తక్షణమే డంపింగ్ యార్డ్ ని తరలించాలని లేదంటే డంపింగ్ యార్డ్ ప్రాసెస్ యూనిట్ ని సర్వే నెంబర్ 284లో ఏర్పాటు చేయాలని డంపింగ్ యార్డ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ కమిషన్ పై విజిలెన్స్ విచారణ జరపాలని లేనియెడల డబుల్ బెడ్ రూమ్ లో ఉన్న ప్రజలతో కలిసి డంపింగ్ యార్డ్ ని ముట్టడిస్తామని ఆకుల సతీష్, డబుల్ బెడ్ రూమ్ వాసులు నిరసన తెలిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ నివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్ర నాయకుల చిత్రపటానికి పాలాభిషేకం



కుత్బుల్లాపూర్, జులై 12,(వుదయం ప్రతినిధి),కాంగ్రెస్ లోక్ సభ నేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి, అధ్యక్షులు నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ శ్రీ మంకీస్ చౌరస్తాలో ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ప్రగతి నగర్ కాంగ్రెస్ నాయకులు మేడా శ్రీనివాస్ రావు, భాస్కర్ చారి, ఆంజనేయ వర్మ, సురేంద్ర కుమార్ యాదవ్, మధుకర్ రెడ్డి, యుగంధర్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై ఆర్ఎంపి పీఎంపీ లకు శిక్షణ.



కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) సీపీఆర్‌పై అందరికి అవగాహన కల్పించినపుడే ప్రజలను గుండెపోటు నుంచి రక్షణ కల్పించగలుగుతామని ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ వై అనుప్ రావు అన్నారు శనివారం కోరుట్ల పట్టణంలోని రెనె హాస్పిటల్ వారు ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్ఎంపి పీఎంపీ లకు సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ విచ్చేసి మాట్లాడుతూ ఇటీవల గుండెపోటుతో పలువురు మరణించడం బాధాకరమని దీని ద్వారా ఎవరు మృతి చెందవద్దనే ఉద్దేశంతో ఆర్ఎంపి పిఎంపీలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నపుడే కార్డియాక్ (గుండెపోటు) మరణాలు చాలా వరకు అదుపులోకి వస్తాయన్నారు సీపీఆర్ విధానం ద్వారా గుండెకు రక్త ప్రసరణ అందడం ద్వారా నోటి ద్వారా ఆక్సిజన్ అందించడం వల్ల ప్రాణాలను రక్షించవచ్చన్నారు నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రథమ చికిత్స నిర్వహించే వారికీ సీపీఆర్ శిక్షణ ఇవ్వడం వలన ప్రజల ప్రాణాలు కాపాడే అవకాశం ఉందన్నారు ప్రథమ చికిత్స నిర్వహించే ఆర్ఎంపి పిఎంపీ లు తమ పరిధికి మించి చికిత్సలు చేయరాదని సూచించారు ఈకార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ వై అనుప్ రావు ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ అన్వేష్ డాక్టర్ సమీర్ ఆర్ఎంపి పిఎంపి అధ్యక్షులు సందా శ్రీపతి సిద్ధిఖ్ ఆలీ గౌరవాధ్యక్షులు అబ్దుల్లా కొక్కుల శ్రీనివాస్ సాంబారి అశోక్ రామ్మోహన్ గంగాధర్ అశోక్ నజీబ్ ఉల్లా తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కార్యవర్గ సభ్యులకు సన్మానం.



మెట్ పల్లి జూలై 12 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జగిత్యాల జిల్లా కార్యవర్గంలో పట్టణానికి చెందిన మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు భాశెట్టి హరీష్ సాజిద్ పాషాలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ శాలువా తో సత్కరించారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా.రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ తోగిటి నాగరాజు శ్రీరాముల శ్రీనివాస్ ముద్దం ప్రశాంత్ కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మున్నూరు కాపు సంఘ భవనానికి నిధుల మంజూరు.

-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూలై 12 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామంలో గల మున్నూరు కాపు సంఘ భవనానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది ఇందుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాన్ని అందజేయడం జరిగిందని కావున సంఘ భవనానికి మంజూరైన నిధుల నిర్మాణాలలో త్వరగా చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.